# రైతాంగం సేవ చేస్తే దానికి మించిన లేదు

## జిల్లా పశు వైద్య అధికారి

### కోటి చింతల వేణుగోపాల్.



శంకరపట్నండిసెంబర్ 18 వుదయం ప్రతినిధి రైతాంగం సేవ చేస్తే దానికి మించినది లేనే లేదని జిల్లా పశు వైద్య అధికారి వేణుగోపాల్ కోటి చింతల వేణుగోపాల్ అన్నారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో ఆయన బుధవారం నాడు ఆకస్మిక తనిఖీ చేపట్టారు.పశు గణన ఆన్లైన్ రిజిస్టర్స్, సిబ్బంది హాజరు పట్టికలను, తనిఖీ చేసి కోటి చింతల వేణుగోపాల్ మాట్లాడుతూ రైతాంగంకు ,పశువులకు, గొర్లకు, మేకలకు,కోళ్లకు, కుక్కలకు,పందులకు, ఉచితంగా రోగ నిరోధక టీకాలు మండల కేంద్రంలోని వైద్యశాలలో అందుబాటులో ఆయన చెప్పారు. ప్రభుత్వం కిసాన్ క్రెడిట్ కార్డ్, ద్వారా 1,60,000 రూపాయలు రైతులకు లాభదాయకమైన కార్డు అని ఆయన తెలిపారు ఈ కార్డు ద్వారా పశువుల దాన, మందులు, పశువుల పాకలో విద్యుత్ సదుపాయం కొరకు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. కేశవపట్నంలో వైరస్ సోకిన కూర కుక్కలకు టీకాలు వేయవలసిన అవసరం ఉందని ఇందుకుగాను వైరస్ కుక్కల కోసం కేశవపట్నం ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి గిరి ప్రగడ శ్రావణ్ కుమార్,వి ఏ స్రవంతి, సంతోష్, లలిత, ఓఎస్ లు పాల్గొన్నారు.

# యాసంగి పంటకు నీరందిస్తాం.



జన్నారం,డిసెంబర్ 18(వుదయం విలేకరి) కడెం ఆయకట్టు కింది పొలాలకు యాసంగి పంటకు నీరు అందిస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రోజున మధ్యాహ్నం వారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రతి గ్రామంలోని రైతులతో యాసంగి పంటకు నీరు విడుదల చేస్తాం సిద్ధంగా ఉండండని రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. నీటిని ఏ సమయంలో విడుదల చేయాలో పూర్తి స్పష్టతతో ఎమ్మెల్యే,అధికారులు సిద్ధంగా ఉన్నారు కానీ కొందరు బీఆర్ఎస్ నాయకులు ఖానాపూర్ నియోజకవర్గంలో తమ ఉనికిని కోల్పోయి ఏదో ఒకటి మాట్లాడి ప్రజల వద్దకు వెళ్లాలని ప్రయత్నిస్తున్నారన్నారు. కడెం ప్రాజెక్టును 9.40 కోట్లతో మరమ్మత్తులు చేయించిన నాయకునికి మీరు సలహాలు ఇచ్చే స్థానంలో లేరని అలాగే లేనిపోని ప్రకటనలతో యాసంగి పంట వేసుకునే రైతులను అయోమయానికి గురిచేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్,మేకల మాణిక్యం,సీనియర్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్,దుర్గం లక్ష్మీనారాయణ, ఇసాక్, బొడ్డ సత్తయ్య,గంగన్న,పసివుల్లా,రాకేష్,స్వామి, ఇందయ్య,మచ్చ శంకరయ్య,సతీష్,గంగాధర్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, 5000 ఆర్థిక సహాయం

### మోహన్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ డిసెంబర్ 18 ( వుదయం ప్రతినిధి) మండలం: పరిధిలోని నారాయణ పూర్ గ్రామానికి చెందిన బానవత్ కేశ్లి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గ్రామానికి వెళ్లి మృతులాలి అంత్యక్రియల్లో పాల్గొని నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/ – వేల రూపాయలు అందజేసి కుటుంబానికి అండగా నిలుస్తానని భరోసా కల్పించారు. తారసింగ్,గ్రామ నాయక్ శ్రీను హనుమంతు,లక్ష్మీపతి,తదితరులు ఉన్నారు

# ఎస్సీ వర్గీకరణ పై కమిషన్ కు అభ్యంతరాలు తెలిపిన మాల మహానాడు అఫ్ ఇండియా




జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ డిసెంబర్ 18 ( వుదయం ) :తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్సీ కమిషన్ ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ ఎండి షమీం అక్బర్ కు తెలంగాణ మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు పసుల రాంమూర్తి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్ అధ్యక్షతన కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకులు నాయకురాల సమక్షంలో బుధవారం కరీంనగర్ కలెక్టరేట్లో నిర్వహించిన ఎస్సీ వర్గీకరణపై అభ్యంతరాలు తెలిపే కార్యక్రమంలో భాగంగా లేఖ ద్వారా అభ్యంతరాలు తెలిపారు.

ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు పసుల రాంమూర్తి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగం కు లోబడి పని చేయాలి కానీ రాజ్యాంగం ద్వారా సాధ్యం కాని వాటిని సుప్రీంకోర్టు ద్వారా లోపాయికారం చేస్తున్నాయి ఎస్సీ వర్గీకరణ చేయాలంటే 341 ఆర్టికల్ ద్వారా సాధ్యమవుతుంది. అలా పార్లమెంటు సభ్యులు తిరస్కరించారు మనువాద బీజేపీ పార్టీ సుప్రీంకోర్టు ద్వారా రాష్ట్రాలకు వర్గీకరణ చేసుకోవచ్చని చెప్పించినట్లు భావిస్తున్నామని తెలిపారు. ఎస్సీలు 15% నుండి 30% వరకు జనాభా పెరిగినామని ఆ ప్రకారం మా రిజర్వేషన్ పెంచాలని కమిషన్ కు తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందుకే భారతదేశంలో ఉన్న 1267 షెడ్యూల్ కులాలను ఒక జాబితాలో సమూహంగా చేర్చి ఇతరులతో సమానంగా జీవించే స్థాయిని కల్పించారు. అందుకే విద్య ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక ఆర్థిక రాజకీయ రంగంలో 15% రిజర్వేషన్లు కల్పిస్తూ భారత రాజ్యాంగంలో పొందుపరిచారు ఈ నేపథ్యంలో వచ్చిన రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో 75 ఏళ్లుగా పాలకులు విఫలమవుతూనే ఉన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తొలగించాలని కుట్రలో భాగంగానే సుప్రీంకోర్టు తీర్పులో క్రిమిలేయర్ కూడా చేర్చారు మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా ఆర్థిక అసమాన తలను పేరిట తీసుకువచ్చిన ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల కు క్రిమిలేయర్ పెట్టలేదు. ఈ క్రిమిలేయర్ ను రద్దు చేయాలి లేదా అన్ని కులాలకు వర్తించేటట్టు చేయాలి. పార్లమెంటు ద్వారా మాత్రమే ఒకసారి రాజ్యాంగబద్ధంగా అన్ని రాష్ట్రాలలో మొదలుపెట్టాలి ఈ వర్గీకరణ తెలంగాణ మాత్రమే చేస్తామంటే మేము ఊరుకోమని హెచ్చరించారు. అనంతరంజిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి దేశంలో బీజేపీ పలిత ప్రాంతాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియ ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదు కేంద్ర ప్రభుత్వం మరియు బిజెపి పార్టీ సమాధానం చెప్పాలి. అదేవిధంగా ఈరోజు జరిగిన పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ను అవమానించే రీతిలో మన రాజ్యాంగాన్ని అపహస్యం చేసే విధంగా ఈరోజు పార్లమెంట్లో మాట్లాడిన తీరును మనం అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఈ మనువాద బిజెపి పార్టీ అధికారంలో ఉంటే రాజ్యాంగానికి మనుగడ కు ముప్పు ఉందని అన్నారు. మందకృష్ణ మాదిగ ఒక్కసారి మీరు ఆలోచించాలి రాజ్యాంగాన్ని అవమానించిన అవహేళన చేస్తున్న పార్టీతో మీరు చేయి కలపడం బాధాకరం. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం పోరాడడంలో తప్పులేదు కానీ రాజ్యాంగాన్ని మట్టుపెట్టే ఆలోచనలో ఉన్న వారితో చేతులు కలపడం మీ స్వలాభం కోసమే అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళ అధ్యక్షురాలు దాసం రాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిద్దె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి రానున్న కేంద్ర స్థాయి బృందం



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18( వుదయం ):తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలో స్కానింగ్ సెంటర్ ల పనితీరును పర్యవేక్షించేందుకు కేంద్ర స్థాయి పి సి పి ఎన్ డి టి బృందం ఈ మూడు రోజులలో రానున్నట్లు మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి తెలిపారు. స్కానింగ్ సెంటర్ ల నిర్వాహకులు నిబంధనలకు లోబడి పని చేయాలని ఆసుపత్రిలో అందరికీ కనబడే విధంగా టారిఫ్ చార్ట్ మరియు లింగ నిర్ధారణ చేయడం శిక్షార్హం అనే బోర్డు అతికించవలసిందిగా ఆదేశించారు. ప్రతి స్కానింగ్ సెంటర్లో పి సి పి అండ్ డి టి 1994 ఆక్ట్ బుక్కు ఉండవలసిందిగా ఆదేశించారు. ఎవరైనా లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రతి నెల ఫామ్ ఎఫ్ ఆన్లైన్లో సమర్పించి 5వ తేదీ లోపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించవలసిందిగా ఆదేశించారు. ఈరోజు జగిత్యాల లోని నాలుగు స్కానింగ్ సెంటర్లను సందర్శించి వాటి యొక్క రికార్ డులను పరిశీలించారు. ఎవరైనా రిజిస్ట్రేషన్ గడువు తీరినట్లయితే కనీసం ఆరు నెలల ముందుగా కార్యాలయంలో రెన్యువల్ కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య బోధకులు కటుకం భూమేశ్వర్, తరాల శంకర్ , ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, ఆరోగ్య పర్యవేక్షకులు ఇండివర శ్యామ్ పాల్గొన్నారు.

# ప్రైవేటు కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి

### జిల్లా విద్యాధికారి రాము



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18( వుదయం ):జిల్లాలోని ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి అని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. బుధవారం బీర్పూర్ మండలం లోని ఎంపీపీ ఎస్ తుంగూరులో ప్రాథమిక పాఠశాలలో పాఠశాల స్థాయి కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా విద్యాధికారి రాము ముఖ్య అతిథిగా పాల్గొనీ సందర్శించినారు. ఈ సందర్భంగా డీఈవో రాము మాట్లాడుతూ తొలి మెట్టు ఎఫ్ ఎల్ ఎన్ లో సాధించవలసిన సామర్థ్యాలు చదవడం, రాయడం ,చతుర్విధ ప్రక్రియలు తెలుగు ,ఆంగ్లం ,గణితం లో కనీస సామర్థ్యాలు సాధించాలని వాటి కొరకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. తరగతి గదిలో ప్రతి ఉపాధ్యాయుడు బోధనోపకరణాలను టిఎల్ఎం ను ఉపయోగించి విద్యార్థులకు కృత్యాధార బోధన ద్వారా సత్ఫలితాలు సాధించే విధంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు కు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు, అనంతరం జెడ్పిహెచ్ఎస్ తుంగూరు ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులు 100% ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచనలు ఇచ్చారు. అనంతరం మధ్యాహ్న భోజనమును పరిశీలించారు. ఈ స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లో కాస్ట్ నో కాస్ట్ తో తయారు చేసిన బోధనోపకరణలను డీఈఓ పరిశీలించారు. అనంతరం టిఎల్ఎం ను ప్రదర్శించి అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా సెక్టోరల్ ఆఫీసర్ మహేష్ , మండల విద్యాధికారి సిరుప నాగభూషణం, స్కూల్ కాంప్లెక్స్ తుంగూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి , రిసోర్స్ పర్సన్స్ జూపాక సుదర్శన్, మారంపల్లి లచ్చయ్య, ఎం రమాదేవి ,సుజాత , ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం హేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్ ఐ కి వినతిపత్రం అందజేసిన రైతులు



మెదక్, ( 2024 డిసెంబర్ 18 వుదయం ప్రతినిధి : దళారులను నమ్మి మోసపోవద్దని ఓవైపు ప్రభుత్వం చెప్తూనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే... మెదక్ జిల్లా నార్సింగ్ మండలం శేరి పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో గ్రామానికి చెందిన రైతులు ధాన్యాన్ని విక్రయించారు. విక్రయించిన సమయంలో కొనుగోలు కేంద్రం నుండి రసీదులు అందజేసినప్పటికీ డబ్బులు మాత్రం ఒక్కో రైతుకు సుమారు 940 రూపాయల నుండి 1500 వరకు తక్కువ రావడం జరిగింది. ఇట్టి విషయమై నార్సింగి మండల ఆర్ ఐ కి బుధవారం రోజున కొందరు రైతులు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించడం జరిగిందని విక్రయించిన సమయంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తమకు అందించిన రసీదులో ఒక రకం తూకం ఉండగా డబ్బులు మాత్రం సుమారు 42.5 కిలోల వడ్లకు తక్కువగా వచ్చాయి ఇదేమిటని ఎవరిని అడిగిన పట్టించుకోవడంలేదని సమస్యను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ కూడా ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. యాసంగి సీజన్లో సైతం శేరి పల్లి గ్రామానికి చెందిన రైతు పెంటయ్య 56 కింటలు ధాన్యం తూకం చేయగా 50 కింటాల్ ల ధాన్యానికి డబ్బులు రావడం జరిగిందని కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని రైతు పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించిన రైతులందరికీ డబ్బులు తక్కువగా వచ్చాయని, రైతులు శ్రీనివాస్ మధు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు తక్కువగా వచ్చాయని ఐకెపి ఎపిఎం అశోక్ కు వాట్సప్ ద్వారా మెసేజ్ చేసిన స్పందించలేదని సీసీకి ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదని, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తమకు అన్యాయం చేశారని ఈ విషయంపై విచారించి నిర్వాహకుల పై చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మధు, అశోక్, దుర్గయ్య, నవీన్, రాములు, సిద్ధిరాములు, తదితరుల రైతులు పాల్గొన్నారు.

# 2028 వరకు బీఆర్ఎస్ నాయకులు ఆటో డ్రైవర్లుగా పని చేయాల్సిందే..



పిన్నపాక నియోజకవర్గం డిసెంబర్18(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండలాద్యక్షుడు గొడిశాల రామనాథం బుధవారం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్ రావు, కేటీఆర్ లు కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడుతున్న అవహేళన మాటలలో నక్కకు , నాగలోకానికి ఉన్న తేడా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక ఆటో డ్రైవర్ గా మారి ఉదయాన్నే కట్టె తుపాకి రాముడు లాగా మారి ఎన్ని వేషాలు వేసినా ప్రజలు మిమ్మల్ని నమ్మరన్నారు. మీరు, మీ ఎమ్మెల్యేలు 2028 సంవత్సరం వచ్చే వరకు ఆటో డ్రైవర్ లు గానే పనిచేయాలని హితవు పలికారు. ఎమ్మెల్యే క్వార్టర్స్ నుండి అసెంబ్లీ వరకు టిక్కెట్ టిక్కెట్ అనాల్సిందేనని , మీరు ఎన్ని కుప్పిగంతులు వేసినా ప్రజలు మిమ్మల్ని నమ్మరని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించడం 100% ఖాయమన్నారు . ఈ కార్యక్రమంలో తోలెం అర్జున్, నవాతి శ్రీను ,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగం సేవ చేస్తే దానికి మించిన లేదు

### జిల్లా పశు వైద్య అధికారి

### కోటి చింతల వేణుగోపాల్.



శంకరపట్నండిసెంబర్ 18 వుదయం ప్రతినిధి రైతాంగం సేవ చేస్తే దానికి మించినది లేనే లేదని జిల్లా పశు వైద్య అధికారి వేణుగోపాల్ కోటి చింతల వేణుగోపాల్ అన్నారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో ఆయన బుధవారం నాడు ఆకస్మిక తనిఖీ చేపట్టారు.పశు గణన ఆన్లైన్ రిజిస్టర్స్, సిబ్బంది హాజరు పట్టికలను, తనిఖీ చేసి కోటి చింతల వేణుగోపాల్ మాట్లాడుతూ రైతాంగంకు ,పశువులకు, గొర్లకు, మేకలకు,కోళ్లకు, కుక్కలకు,పందులకు, ఉచితంగా రోగ నిరోధక టీకాలు మండల కేంద్రంలోని వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. ప్రభుత్వం కిసాన్ క్రెడిట్ కార్డ్, ద్వారా 1,60,000 రూపాయలు రైతులకు లాభదాయకమైన కార్డు అని ఆయన తెలిపారు ఈ కార్డు ద్వారా పశువుల దాన, మందులు, పశువుల పాకలో విద్యుత్ సదుపాయం కొరకు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. కేశవపట్నంలో వైరస్ సోకిన ఊర కుక్కలకు టీకాలు వేయవలసిన అవసరం ఉందని ఇందుకుగాను కుక్కల వైరస్ కోసం కేశవపట్నం ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి గిరి ప్రగడ శ్రావణ్ కుమార్,వి ఏ స్రవంతి, సంతోష్, లలిత, ఓఎస్ లు పాల్గొన్నారు.

# దొంగే దొంగ అన్నట్లుగా ఉంది పుట్ట మధు వ్యవహారం





జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 18(వుదయం ప్రతినిధి) దొంగే దొంగ అన్నట్లుగా ఉంది బి.ఆర్.ఎస్ మంథని నియోజకవర్గం నాయకుడు పుట్ట మధు వ్యవహారం అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి సీనియర్ నాయకుడు వామన్ రావు బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులపై చిత్తశుద్ధి లేని పుట్ట మధు బి ఆర్ ఎస్ నాయకుల పేరున పట్టాలు చేయమని అప్పటి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి వద్దకు వెళ్లి అడిగింది వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. అన్ని చేసి తనకు తెలియనట్లుగా శ్రీధర్ బాబు శీను బాబు కొన్నారని చెప్పడం అభూత కల్పన అంటూ పుట్ట మధు బూటకపు మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. శ్రీధర్ బాబు శ్రీను బాబుకు సిమెంట్ కంపెనీలో ఏలాంటి వాటాలు లేవని వారిపై ఆరోపణలు చేసి పబ్బం గడుపుకోవడం ఆయన అవివేకానికి నిదర్శనమని అన్నారు. 2014 నుండి 2023 వరకు రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉంది ఐదు సంవత్సరాలు శాసనసభ్యులుగా ఉన్న సమయంలో పుట్ట మధు పలిమెల రైతులకు ఏ లాంటి సహాయం చేశారని ప్రశ్నించారు. ధరణి పోర్టల్ ను టిఆర్ఎస్ ప్రభుత్వమే ప్రవేశపెట్టింది తామే పాటాడారులమని దక్కన్ సిమెంట్ కు ఎవరైతే అమ్ముకున్నారో దరణిలో వాళ్ల పేర్లు రావడానికి వాళ్లకు ఆన్లైన్ పట్టా పాస్బుక్కులు రావడానికి పుట్ట మధు సహకరించారని ఈ విషయం జగమెరిగిన సత్యం అన్నారు. ఒకవేళ రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే మీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు మీరు ధరణి గాని పట్టా పాస్ బుక్కులు గాని ఇవ్వకుండా ఎందుకు ఆపలేకపోయారని ప్రశ్నించారు. గతంలో ఉన్న జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళిని కలిసి వీళ్ళ భూములు కొనండి అని పట్టాదారులకు మద్దతు పలికిన విషయం వాస్తవమా కాదా పుట్ట మధుకర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ భూములు కొన్నారని శ్రీధర్ బాబుకు ఆబాదించడం చాలా అమానుషం అన్నారు. కాంగ్రెస్ పార్టీతో పాటుగా మీ పార్టీని నాయకులు మీకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులు ఆ భూములు కొనడం మీకు తెలియదా సింగల్ విండో చైర్మన్ రాజి రెడ్డి వారి భార్య సునీత, అదేవిధంగా ముత్తారం పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్న కూతురు అనిత అదేవిధంగా పుట్టపాక సంబంధించినటువంటి రవీందర్ మీకు అత్యంత సన్నితులు భూములను కొన్నారని, టిఆర్ఎస్ నాయకుల పేర్లు చెప్పకుండా కాంగ్రెస్ పార్టీ నాయకుల పేర్లు చెప్పి ఇక్కడ ఏదో జరిగిందని చిత్రీకరించడానికి చేస్తున్న బుటకపు మాటలను ప్రజలు నమ్మరని అన్నారు పలిమెల రైతులకు సంబంధించిన భూములను కొనడానికి కాగజ్ నగర్ కు సంబంధించిన టిఆర్ఎస్ నాయకులు2021లో ఈ పట్టాదారులతో ఒప్పందం చేసుకొన్నపుడు పుట్ట మధుకర్ అనుమతితోనే అగ్రిమెంట్ చేసుకున్న విషయం వాస్తవ కాదా ఒకసారి మీరు ఆత్మ పరిశీల చేసుకోవాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. ఆనాడు ఆ భూములపై అగ్రిమెంట్ చేసుకోమని చెప్పింది మీరే కదా అప్పుడు ఒప్పందం చేసుకున్న భూములను వారే ఇప్పుడు దక్కన్ సిమెంట్ కు అమ్ముకున్న విషయం వాస్తవం అన్నారు దక్కన్ సిమెంట్ కు రిజిస్ట్రేషన్ అయిన వెంటనే అక్కడి రైతులు,కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తే వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ కు విచారణకు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించినట్టు పేపర్ ప్రకటన రావడంతో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు మంచి పేరు ఎక్కడ దక్కుతుందోనన్న విషయం గ్రహించి పాలిమెల మండలానికి వెళ్లి పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారని ఇది సరికాదని అన్నారు మీరు శాసనసభ్యులు ఉన్నప్పుడు ఎలాంటి సహకారం చేయకుండా పెత్తందారులు అనుకూలంగా కాస్తు లో ఉన్న వారిని కాకుండా పట్టాదారులకు మాత్రమే అవకాశం కల్పించింది వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. దురుద్దేశంతో మాయ మాటలు చెప్పి పబ్బం గడుపుకోవడం ఇకపై చెల్లదని బురదజల్లే కార్యక్రమాలు మానుకోండి అన్నారు. కాగజ్నగర్ తో పాటు మంథని కి సంబంధించిన టిఆర్ఎస్ నాయకులు ఇందులో భాగస్వాములు ఉన్న విషయం తెలిసి కూడా శ్రీధర్ బాబు కుటుంబం పై ఉన్న దురుద్దేశపు ఆలోచనలతో ఆరోపించదంపై తీవ్రంగా ఖండించుతున్నామని అన్నారు.

ఐదు సంవత్సరాలకే మిమ్మల్ని మంథని ప్రాంతంలో ప్రజలు తిరస్కరించాలని 40 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు శ్రీధర్ బాబు కుటుంబాన్ని గెలిపిస్తున్నారంటే వారి కుటుంబం ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి సేవ చేస్తున్నారో తెలుసుకోవాలని ఇకపైన శ్రీధర్ బాబు కుటుంబం పై తప్పుడు ఆలోచనలు మానుకోవాలని హెచ్చరిస్తున్నామని అన్నారు. శ్రీధర్ బాబు అండతోనే ఈరోజు వరకు పలిమెల రైతులు భూములపై జీవనం సాగిస్తున్నారని ఇది వాస్తవమని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో అందులోని భూములకు సంబంధించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రుణాలు పొంది ఉన్నప్పుడు రిజిస్ట్రేషన్ జరిగితే చట్ట పరమైన చర్యలు తీసుకోవడానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరపున చట్టపరమైన చర్యలకు దరఖాస్తు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రవెల్లి విలాస్ రావు, కట్కూ0 అశోక్, అస్రార్ అహ్మద్ ఖురేషి,శ్రీనివాసరెడ్డి,షాహిన్ ఖాన్, నయమద్దిన్, ధర్మయ్య,కోట సమ్మయ్య, మహిళా నాయకురాలు గుడాల అరుణ, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసి గ్రామంలో దోమతెరలు పంపిణీ

## పోలీస్ శాఖవరు ఆధ్వర్యంలో ఆదివాసి గ్రామాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం

ఆదివాసీలకు పోలీసులు అండగా ఉంటారని , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివాసి గ్రామాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లుగా ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు తెలియజేశారు. భుదవారం ప్రానిక్ హీలింగ్ ఫౌండేషన్ సహాయంతో ఎస్సై రాజ్ కుమార్ తో కలిసి పిట్టతోగు వలస ఆదివాసి గ్రామ ప్రజలకి దోమతెరలు పంపిణీ చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ చలికాలం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆదివాసీలు ఉన్నత చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రానిక్ హీలింగ్ సభ్యులు ఎస్కే సొందు పాషా , పోలీస్ సిబ్బంది, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు..

# ధరూర్ కేజీబీవీ పాఠశాలను సందర్శించిన తహసీల్దార్, ఎమ్ ఈ ఓ



గద్వాల డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) ధరూర్ మండల తహసిల్దారు కెజిబివి పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి చాలా బాగా చదవాలని సూచించడం జరిగింది. వంటగదిని సరుకులను పరిశీలించడం జరిగింది. విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని మంచిగా విద్యను నేర్పాలన్నారు. పిల్లలను సొంత పిల్లలుగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రవీంద్రబాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ కళాబృదంచే విద్యార్థులకు సైబర్ క్రైం పై అవగాహన

## -ఎస్సై ఉదయ్ కుమార్



ధర్మపురి డిసెంబర్18(వుదయం విలేకరి):ధర్మపురి పోలీస్ కళాబృదంచే విద్యార్థులకు సైబర్ క్రైం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బుధవారం పట్టణంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో పోలీస్ కళాబృందంచే షీ టీం,సైబర్ క్రైమ్, ట్రాఫిక్ అవేర్నెస్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.పోలీస్ కళాబృందం కళాకారుల చే అనేక అవగాహన గీతాలను పాడుతూ విద్యార్థులను చైతన్యం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేటి యువతే రేపటి బావి భారత పౌరులుగా ఎదగాలని, సైబర్ నేరాల పట్ల మోసపోవద్దని చైతన్యంతో మెలగాలని, గొప్ప చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను చైతన్యపరిచారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వ శిక్షణ అభియాన్ ఉద్యోగుల కు మద్దత్తు తెలిపిన

## -తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రొట్టె.శ్రీనివాస్



ధర్మపురి డిసెంబర్ 18(వుదయం విలేకరి):జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆర్డిఓ ఆఫీస్ ఎదుట తమ న్యాయబద్ధ మైన డిమాండ్లను తీర్చాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోలు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ సందర్శించి వారి న్యాయబద్ధమైన సమ్మెకు సంపూర్ణ మద్దతును తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20వేల మంది సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు కొన్ని సంవత్సరాల నుండి ఎంతో శ్రమకోరుస్తూ ప్రభుత్వ పాఠశాలలు నడవడంలో తమ వంతు గురుతర బాధ్యత నిర్వహి స్తూ కృషి చేస్తున్నారు అటువంటి వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయడంలో గౌరవ వేతనం ఇవ్వడంలో ప్రభుత్వం జాప్యం చేయడం తగదని శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల కంటే ముందు వరంగల్ లో జరిగిన ఒక బహిరంగ సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి వీరి ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేస్తూ గౌరవ వేతనాన్ని ఇస్తానని హామీ ఇచ్చారని శ్రీనివాస్ ప్రభుత్వానికి గుర్తు చేస్తూ వెంటనే వీరి క్రమబద్ధీకరణ చేయని పక్షంలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం ఏ కార్యాచరణ చేసిన వాటికి సంపూర్ణ మద్దతు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తరఫున ఉంటుందని శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న మిగతా ఉద్యోగుల ఉపాధ్యాయులతో సమానంగా వీరికి కూడా గౌరవ వేతనాన్ని ఇచ్చి సదరు ఉద్యోగు లను గౌరవించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నిత్యం వైద్య సేవలు అందించాలి'.



డా. ఉమాకాంత్.(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం పెద్దకొడప్గల్ సబ్ సెంటర్ ను మెడికల్ ఆఫీసర్ డా. ఉమాకాంత్ బుధవారం సందర్శించారు. ఆయన గర్భిణుల నమోదు ప్రక్రియ గురించి, వారికి అందుతున్న వైద్య సేవల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి గర్భిణులకు, బాలింతలకు,చిన్న పిల్లలకు అందిస్తున్న టీకాలపై ఆరా తీశారు. చిన్నపిల్లలకు నిత్యం వైద్య సేవలు అందించాలని సూచించారు.సబ్ సెంటర్ పరిధిలో గర్భిణులకు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఇందులో ఆరోగ్య కార్య కర్తలు, ఆశాలు పాల్గొన్నారు..

# రైతులకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన.

జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి.





ఖానాపురం డిసెంబర్ 18 వుదయం ప్రతినిధి.రైతులకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు మండల రైతులకు తెలిపారు. మండలంలో అశోక్ నగర్, అయోధ్యనగర్ గ్రామలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర బోనస్ చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలుపుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ఇంచార్జిలు మ్యాచర్ రాగానే ధాన్యము త్వరగా కొనుగోలు చేయడం రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రామసహయం ఉమారాణిఉపేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులుఎల్ది శ్రీనివాస్ గౌడ్, గుండ్ల యాకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, ఏఎంసీ డైరెక్టర్ గట్టి సారంగపని, సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత%శీ%, నాయకులు పొనుగోటి ప్రవీణ్ రావు, కూస మునీందర్, కాదురు సారయ్య, జాడి వెంకటేష్, కర్ల రాజేందర్, ఈసం నరసయ్య, బుర్ర మురళి, వాడపల్లి రాజు, ఆలకుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

# చల్లగరిగలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎస్సార్.

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.



భూపాలపల్లి డిసెంబర్18(వుదయం ప్రతినిధి): భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలం చల్లగరిగ గ్రామ బస్టాండ్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఆవిష్కరించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు విలేజ్ ఎంట్రన్స్ వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ మెంబర్లు, కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు డప్పు చప్పుళ్ళు, మహిళలు కోలాటాలతో బంతిపూలు చల్లి ఘనస్వాగతం పలికి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లారు. బస్టాండ్ సెంటర్ లో ఎమ్మెల్యే జీఎస్సార్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసి భారీ గజమాల వేశారు. అనంతరం గవర్నమెంట్ హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన సభా వేదిక నుండి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు తన బాల్యం నుండి వివక్షను ఎదుర్కొంటూనే, భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన భారత రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన ఆయన విగ్రహాన్ని ఈరోజు చల్లగరిగ గ్రామంలో ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలో ఓటు హక్కు ద్వారా రాజకీయ సమానత్వం కోసం కృషి చేసిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. నేడు ప్రతి పౌరునికి అమ్మ జన్మనిస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం జీవితాన్ని ఇస్తుందనేది కాదనలేని సత్యమని అన్నారు. జీవిత చరమాంకంలో అంబేద్కర్ నా పుట్టుక నా చేతిలో లేదు.. కానీ, నా చావు నా చేతిలో ఉందని ప్రకటించి హిందూమతాన్ని వీడి మానవీయ విలువలతో కూడిన బౌద్ధాన్ని స్వీకరించినట్లు తెలిపారు. అదేవిధంగా, అంబేద్కర్ ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయని అన్నారు.

# నేడు ఉప పీఠానికి శ్రీ స్వామి నరేంద్ర చార్య మహారాజ్ రాక..



(వుదయంప్రతినిది) కామరెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని దోసుపల్లి, బంగారు పల్లి గ్రామ శివారులో గల అనంత శ్రీ రామనంద చార్య శ్రీ స్వామి నరేంద్ర మహారాజ్ తెలంగాణ ఉప పీఠానికి నేడు గురువారం రోజున రావడం జరుగుతుందని తెలంగాణ ఉప పీఠం సేవాసమితి ఒక ప్రకటనలో తెలపడం జరిగింది... 19 గురువారం అలాగే 20వ తేదీ శుక్రవారం రెండు రోజులు పాటు దర్శనం భాగ్యం కార్యక్రమం ఉందని దీక్ష కార్యక్రమాలు కూడా ఉంటాయని ఇప్పటినుండి భక్తులు గ్రామ గ్రామన వాల్ పోస్టర్ల కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని సేవ సమితి ద్వారా ఉపపీఠంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, కావున తెలంగాణ, కర్ణాటక, వేలాది భక్తులు విచ్చేసి మహారాష్ట్ర నుండి వేలాది భక్తులు విచ్చేసి భక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సేవా సమితి కోరారు...

# విశిష్ట సేవలకు గుర్తింపుగా రైల్వే మంత్రి అవార్డు పొందిన ఇద్దరు దక్షిణ మధ్య రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది

హైదరాబాద్, డిసెంబర్ 18వుదయం (ప్రతినిధి): దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఇద్దరు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్.పి.ఎఫ్) సిబ్బందికి వారి ప్రతిభావంతమైన సేవ మరియు విధి పట్ల అసాధారణమైన అంకితభావానికి గుర్తింపుగా రైల్వేమంత్రి అవార్డు లభించింది. సికింద్రాబాద్‌లోని ఆర్.పి.ఎఫ్ పోస్ట్ లో సబ్-ఇన్స్పెక్టర్ గా విధులను నిర్వర్తిస్తున్న శ్రీ టి. నాగార్జున రెడ్డికి , 'రైల్వే మంత్రి మహిళా మరియు బాల్ సురక్షా పదక్' మరియు హైదరాబాద్‌లో ఆర్.పి.ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గా విధులను నిర్వర్తిస్తున్న శ్రీ దూదేకుల హుసేనయ్యకు 'జీవన్ రక్షా పధక్' లభించాయి.


శ్రీ దూదేకుల హుసేనయ్య, ఆర్.పి.ఎఫ్ హెడ్ కానిస్టేబుల్


నాగార్జున రెడ్డి, ఆర్.పి.ఎఫ్ సబ్-ఇన్స్పెక్టర్

శ్రీ టి . నాగార్జున రెడ్డి, ఆర్.పి.ఎఫ్ సబ్-ఇన్స్పెక్టర్:
సికింద్రాబాద్‌లోని ఆర్‌పిఎఫ్ పోస్ట్ సబ్-ఇన్స్పెక్టర్ మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్‌కి ఇన్‌ఛార్జ్ అయిన శ్రీ టి.నాగార్జున రెడ్డి మానవ అక్రమ రవాణా ముప్పును ఎదుర్కోవడంలో అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శించారు. అతని నాయకత్వంలో, 67మంది పిల్లలను వెట్టిచాకిరీ మరియు లైంగిక వేధింపుల కోసం బంధించబడిన మానవ అక్రమ రవాణా దారుల నుండి రక్షించబడ్డారు. అదనంగా, అతని బృందం 'ఆపరేషన్ నాన్హే ఫరిష్తే' ద్వారా సంరక్షణ మరియు రక్షణ అవసరమైన 187 మంది మైనర్ పిల్లలను రక్షించింది, సామాజిక బాధ్యత మరియు దుర్బల జీవితాల రక్షణ పట్ల అతని అచంచలమైన నిబద్ధతను ఉదాహరణగా చూపింది. అదనంగా, సామాజిక బాధ్యత మరియు దుర్బల జీవితాల రక్షణ పట్ల అతని అచంచలమైన నిబద్ధతకు నిదర్శనంగా ఆయన బృందంచే 'ఆపరేషన్ నాన్హే ఫరిష్తే' ద్వారా సంరక్షణ మరియు రక్షణ అవసరమైన 187 మంది మైనర్ పిల్లలు రక్షించబడినారు. ఆయన సేవలకు గుర్తింపుగా 'మహిళా మరియు బాల్ సురక్షా పదక్' అవార్డును అందుకున్నారు.

శ్రీ దూదేకుల హుసేనయ్య, ఆర్.పి.ఎఫ్ హెడ్ కానిస్టేబుల్:
ఉమ్దానగర్ రైల్వే స్టేషన్‌లో శ్రీ దూదేకుల హుసేనయ్య, ఆర్.పి.ఎఫ్ హెడ్ కానిస్టేబుల్, హైదరాబాద్, డ్యూటీలో ఉండగా లోకో పైలట్ పదే పదే హెచ్చరించినప్పటికీ రైలు సమీపిస్తున్నట్లు తెలియక, రైలు పట్టాలు దాటుతున్నవ్యక్తిని గమనించి ముంచుకొస్తున్న ప్రమాదాన్ని గుర్తించి సమయస్ఫూర్తితో వ్యక్తి వద్దకు పరుగెత్తి అతన్ని సురక్షితంగా ప్రక్కకు లాగి ప్రాణాలను కాపాడారు. తన వ్యక్తిగత ప్రమాదాన్ని లెక్కచేయకుండా ప్రదర్శించిన అతని సాహసోపేతమైన చర్య విజయవంతంగా ఒక ప్రాణాన్ని కాపాడింది. ఆయన సేవలకు గుర్తింపుగా'జీవన్ రక్షా పదక్' అవార్డును అందుకున్నారు.

# మాధవికి అంతర్జాతీయ అవార్డులు



కరీంనగర్,డిసెంబర్,18(వుదయం ప్రతినిధి) డిస్టిక్ (వి) 107 (ఏ) గవర్నర్ జంధ్యం మాధవికి ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డు లభించింది. మధురైలో జరిగిన వాసవి ఇంటర్నేషనల్ అంతర్జాతీయ సదస్సులో ఆమె మూడు ప్రతిష్టాత్మక అవార్డులు గెలుచుకున్నారు. 5 ఫారెన్ క్లబ్బులుప్రారంభించినందుకు గాను వాసవి క్లబ్ చరిత్రలోనే మొదటిసారిగా సూపర్ బెస్ట్ గవర్నర్ అవార్డును అందుకున్నారు. అలాగే బ్యానర్ ప్రజెంటేషన్ కు ప్రత్యేక అవార్డును గెలుచుకున్నారు. 31 గవర్నర్ల లో మాధవి గారికి ఐదవ స్థానాన్ని ప్రకటించడం విశేషం. ఆమె ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న వాసవి క్లబ్బులకు 66 అవార్డులు లభించాయి. అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్ రవిచంద్రన్ ఆమెకు అవార్డులు అందజేసి వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలతో మాధవి సమాజానికి గొప్ప సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి హెచ్ ఎస్ నాగభూషణ, అంతర్జాతీయ నూతన అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ తదితరులు మాధవిని ప్రశంసించారు. అంతర్జాతీయ సదస్సులో మూడు అవార్డులు గెలుచుకోవడం ఆనందకరంగా ఉందని గవర్నర్ జంధ్యం మాధవి అన్నారు. అందరి సహకారంతోనే ఈ అవార్డులు లభించాయని ఆమె తెలిపారు. కార్యక్రమాల్లో సహకరించిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నదాతలు అంతా మంచివారే....

## మంచి సహకారం అందిస్తున్నారు...
## విద్యుత్ సరఫరాలో అంతరాయం తగ్గించండి...
## ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి




మెట్ పల్లి డిసెంబర్ 18 (వుదయం విలేఖరి) అన్నదాతలు అంతా మంచివారు మంచి సహకారం అందిస్తున్నారని ట్రాన్స్ఫార్మర్ కమిటీ రైతు సంఘాల ద్వారా విద్యుత్ సంస్థకు బిల్లుల చెల్లింపు కెపాసిటర్ ల బిగించుకోవడం తదితర పనుల్లో సహకారుస్తున్నారని వారికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే బాధ్యత సంస్థలో ప్రతీ ఉద్యోగి తీసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి అన్నారు బుధవారం గోదూర్ 132కెవి సబ్‌స్టేషన్ పరిధిలోని 33కెవి మెటుపల్లి వెంకట్రావుపేట్ ఇంటర్ లింకింగ్ లైన్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఎత్తు తక్కువగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ గద్దెలు పెంచాలని అవసరమున్న చోట మధ్యంతర స్తంబాలు వేసి వేలాడే తీగలు సరి చేయాలని ప్రతీ నెలా 10 శాతం ట్రాన్స్ఫార్మర్ ల నిర్వహణ చేపట్టి సరి చేయాలన్నారు రాబోయే మూడు నెలల్లోపు జగిత్యాల జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా నిలబెట్టాలని ఆదేశించారు ఈకార్యక్రమంలో సీఈ లు అశోక్ తిరుమల్ రావు ఎస్ఈ లు శాలియా నాయక్ శ్రీనివాస్ డీఈ లు గంగారాం రవీందర్ గోపీకృష్ణ ఏడీఈ దురిశెట్టి మనోహర్ ఏఈ లు సిబ్బంది పాల్గొన్నారు

# చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ.



బయ్యారం(వుదయం ప్రతినిధి)డిసెంబర్ 18.బయ్యారం మండలానికి చెందిన వెనిగళ్ళ రవి కుమార్ వారి చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల స్వయం సాధికారత లో భాగంగా శిక్షణ పొందినటువంటి మిట్టపల్లి కి చెందిన ప్రియదర్శిని చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం చేతన ఫౌండేషన్ కార్యాలయంలో వారికి పంపిణీ చేశారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంలో మహిళా లోకానికి అండగా నిలవడంలో ప్రతి సేవా సంస్థ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ వెనిగళ్ళ అనిల్ కుమార్,దొడ్డ సీతారామయ్య, మంగమూరి మాధవి, చంద్రకానీ నవీన్, షేక్ రషీద్, పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీ నిర్వహించిన ఎసిపి కిరణ్ కుమార్.





నర్సంపేట డిసెంబర్18(వుదయం ప్రతినిధి): నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీలలో భాగంగా నర్సంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో పనిచేయుచున్న సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్ ను కోర్టుకు సంబంధించిన రికార్డ్స్ ను తనిఖీ చేశారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క బాగోగులు అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణలో పలు సూచనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో నర్సంపేట సిఐ రమణమూర్తి, ఎస్సైలు రవికుమార్, అరుణ్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది హాజరైనారు.

# మాత శిశు మరణాలు లేని జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దేందుకు వైద్యాధికారులు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్గొండ డిసెంబర్ 18(వుదయం ప్రతినిధి): మాత శిశు మరణాలు లేని జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. బుధవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా మాట్లాడుతూ ప్రసవం సమయంలో, అలాగే ప్రసవానంతరం మాతృ మరణాలు, శిశు మరణాల వంటివి సంభవించకుండా చూసుకోవాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ తోపాటు, సంబంధిత శాఖల పై ఉందని అన్నారు. వైద్య సేవలలో నిర్లక్ష్యం వంటి కారణాల వల్ల ఏ తల్లి బాధపడకూడదని చెప్పారు. మాత ,శిశు మరణాలు సంభవించకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం అయ్యే వరకు, అలాగే ప్రసవానంతరం కూడా పూర్తిగా వైద్య ఆరోగ్యశాఖ, ఐ సి డి ఎస్ కనుసన్నల్లో ఉండేలా నెలనెలా పరీక్షలు,ఇమ్యునైజెషన్, పౌష్టికాహారం వంటివి అందించాలని నిర్ధారిత సమయానికి ప్రసవం జరిగేలా చూడాలని, ప్రసవం సందర్భంగా ఎలాంటి జబ్బులకు గురికాకుండా తల్లిని అలాగే ప్రసవించిన తర్వాత బిడ్డను క్షేమంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. జిల్లాలో వైద్యుల ప్రెస్క్రిప్షన్ లేకుండానే కొన్ని మెడికల్ షాపులు, ఆసుపత్రులలో అబార్షన్ కిట్ల అమ్ముతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, వైద్యుల అనుమతి లేకుండా అబార్షన్ కిట్లు అమ్మడం, కొనడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. మనుషుల ప్రాణాలు కాపాడటమే వైద్యులు విధిగా పనిచేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉంది వైద్యులు సేవలందించాలని అన్నారు. ముఖ్యంగా మాతా,శిశు మరణాలను నివారించే విషయంలో ఇకపై ఏరియా ఆసుపత్రుల వారిగా, డివిజన్ల వారీగా సమీక్ష నిర్వహిస్తానని ఆమె తెలిపారు. ప్రసవ సమయంలో, ప్రసవానంతరం తల్లిదండ్రులు సరైన విధంగా జాగ్రత్తలు తీసుకోకపోవడం వంటి కారణాలవల్ల శిశు మరణాలు సంభవిస్తున్నాయని డాక్టర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, జిల్లా వ్యాప్తంగా పుట్టిన శిశువుకి పాలివ్వడం, అదేవిధంగా జాగ్రత్తలు తీసుకునే విషయంపై అవగాహన కల్పించేందుకు లాక్టషన్ (చనుబాలివ్వడం) పై కౌన్సిలర్లను నియమించాలని ఆమె ఆదేశించారు. అలాగే ఫ్యామిలీ ప్లానింగ్, అబార్షన్ వంటి వాటి పట్ల పట్టణ స్థాయి మొదలుకొని గ్రామస్థాయి వరకు అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న మూడు వారాలు మూడు డివిజన్లో వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి మాత శిశు సంరక్షణపై సమీక్ష నిర్వహిస్తామని, ఈ సమావేశానికి సంబంధిత వైద్యాధికారులతోపాటు, సిడిపిఓ, జిల్లా సంక్షేమ అధికారి తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఎస్ ఎన్ సి యు, ఐ సి యు లలో సమస్యలు తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని, అలాగే సీసీటీవీ ల ఏర్పాటు విషయమై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి ,జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణకుమారి సంబంధిత ఆస్పత్రుల వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# రూ.224 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు చేయండి కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ వినతి మానేరుపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరిన బండి



కరీంనగర్,డిసెంబర్,18(వుదయం ప్రతినిధి) కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని గ్రామాలకు రవాణా సదుపాయాలను మెరుగుపర్చేందుకు రూ.224 కోట్ల మేరకు సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గం లోని గ్రామీణ రోడ్లు, వంతెనల అభివృద్ధికి సంబంధించి పలు అంశంపై గడ్కరీ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా సింగిల్ లేన్ నుండి డబుల్ లేన్ రోడ్ల విస్తరణ పనులకు సంబంధించిన ప్రతిపాదనను ఆయన ముందుంచారు. ప్రధానంగా కేశవపట్నం నుండి పాపయ్యపల్లె మీదుగా సైదాపూర్ వరకు 15 కి.మీల మేరకు సింగిల్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని, కొడిమ్యాల నుండి గోవిందారం మీదుగా తాండ్రియాల వరకు 30 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని కోరారు. అట్లాగే చొప్పదండి మండలం అర్నకొండ నుండి గోపాల్ రావు పేట మీదుగా మల్యాల చౌరస్తా వరకు 45 కి.మీల మేరకు, ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ నుండి సింగారం మీదుగా ముస్తాబాద్ మండలం రాంరెడ్డి పల్లె వరకు 15 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని విజప్తి చేశారు. దీంతోపాటు కరీంనగర్ జిల్లాలోని గుండ్లపల్లి పోతూరు రోడ్ (కి.మీ 18/0- 2), బావుపేట ఖాజీపూర్ ( కి.మీ2/0-2) వరకు మానేరు నదిపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం సహా మొత్తం 90 కి.మీల మేరకు రోడ్డు విస్తరణ పనులకుగాను రూ.224 కోట్ల నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ విజప్తి చేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా కేంద్ర మంత్రి గడ్కరీ త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని బండి సంజయ్ కు హామీ ఇచ్చారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే సీఆర్ఐఎఫ్ నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపైనా గడ్కరీ ఆరా తీశారు.

# మోడల్ స్కూల్ సమస్యల పరిష్కారానికి ఎంఈఓ రత్నమాల వినతి సమర్పణ



చెన్నరావుపేట డిసెంబర్18(వుదయం ప్రతినిధి): డిసెంబర్ 19 వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం మరియు నెక్కొండ మండలం ఆదర్శ ఉపాధ్యాయులు, ఆదర్శ ఉపాధ్యాయుల యూనియన్ పిలుపుమేరకు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల సాధనకై, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మోడల్ స్కూళ్లను, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ లో విలీనం చేసి 010 పద్దు కింద మోడల్ స్కూల్ ఉపాధ్యాయులందరికీ వేతనాలు చెల్లించాలని, అదేవిధంగా ఒకే నోటిఫికేషన్ ద్వారా నియమించబడినటువంటి రెండవ దశలో నియమించబడిన ఉపాధ్యాయులకు నోషనల్ సర్వీసులు నోషనల్ ఇంక్రిమెంట్ దానితోపాటు 194 మోడల్ స్కూల్ లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులను ప్రొవైడ్ చేయాలని కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని సుదీర్ఘంగా మోడల్ స్కూల్ లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించి వాటికి ఉన్నత స్థానంలో తీసుకెళ్లాలని అదేవిధంగా మోడల్ స్కూల్ లో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని అమీనాబాద్ మరియు నెక్కొండ మోడల్ స్కూల్ టీ .ఎం. ఎస్. టి .ఏ విభాగం మరియు పి ఎం టి. ఏ టీ.ఎస్ నల్ల తీగల యాకయ్య ,మూడు మౌలాల్ వంగ సంతోష్, ఎంఈఓ రత్నమాల గారికి తమ యొక్క విన్నపాన్ని సమర్పించడం జరిగింది. ఈ విషయానికి స్పందించి ఎంఈఓ తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది

# రక్తదానం చేదాం నిండు ప్రాణాలు కాపాడుకుందాం

## బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



అలంపూర్ డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో బిజెపి కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ
భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయి జయంతి పురస్కరించుకొని ఈనెల 25 (బుధువారం ) ఉదయం 9 గంటల నుండి పాత బిజెపి కార్యాలయం పాత బస్టాండ్ అయిజలో రక్తదాన శిబిరం ఉంటుంది.
కావున అత్యధిక సంఖ్యలో రక్తదాతలు పెద్ద ఎత్తున విచ్చేసి రక్తందానం చేసి చేయించి ప్రాణదాతలు కండి అని తెలిపారు. 45 కేజీలు పైబడి 18 సంవత్సరాల నిండి ఉన్న ప్రతి ఒక్కరు నిర్భయంగా రక్తదానం చేయొచ్చు అని జిల్లా ప్రజలకు తెలియజేశారు.

అన్నదాతలు అంతా మంచివారే....
మంచి సహకారం అందిస్తున్నారు...
విద్యుత్ సరఫరాలో అంతరాయం తగ్గించండి...
ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి
మెట్ పల్లి డిసెంబర్ 18 (వుదయం విలేఖరి) అన్నదాతలు అంతా మంచివారు మంచి సహకారం అందిస్తున్నారని ట్రాన్స్ఫార్మర్ కమిటీ రైతు సంఘాల ద్వారా విద్యుత్ సంస్థకు బిల్లుల చెల్లింపు కెపాసిటర్ ల బిగించుకోవడం తదితర పనుల్లో సహకారుస్తున్నారని వారికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే బాధ్యత సంస్థలో ప్రతీ ఉద్యోగి తీసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి అన్నారు బుధవారం గోదూర్ 132కెవి సబ్‌స్టేషన్ పరిధిలోని 33కెవి మెటుపల్లి వెంకట్రావుపేట్ ఇంటర్ లింకింగ్ లైన్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఎత్తు తక్కువగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ గద్దెలు పెంచాలని అవసరమున్న చోట మధ్యంతర స్తంబాలు వేసి వేలాడే తీగలు సరి చేయాలని ప్రతీ నెలా 10 శాతం ట్రాన్స్ఫార్మర్ ల నిర్వహణ చేపట్టి సరి చేయాలన్నారు రాబోయే మూడు నెలల్లోపు జగిత్యాల జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా నిలబెట్టాలని ఆదేశించారు ఈకార్యక్రమంలో సీఈ లు అశోక్ తిరుమల్ రావు ఎస్ఈ లు శాలియా నాయక్ శ్రీనివాస్ డీఈ లు గంగారాం రవీందర్ గోపీకృష్ణ ఏడీఈ దురిశెట్టి మనోహర్ ఏఈ లు సిబ్బంది పాల్గొన్నారు

# గొర్లవీడు గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గ్రామ కమిటీ ఎన్నిక.

### మహిళా కమిటీ అధ్యక్షురాలుగా మేకల ఈశ్వరమ్మ మాదిగ ఎన్నిక.



భూపాలపల్లి డిసెంబర్18(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండల కేంద్రంలోని గొర్లవీడు గ్రామంలో నూతన పునర్నిర్మాణంలో భాగంగా మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎంఎస్ యువసేన మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు భూపాలపల్లి మండల ఇన్చార్జి నోముల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో జరగదు ఈ సమావేశానికి ముఖ్యఅతులుగా ఇచ్చేసిన అంబాల చంద్రమౌళి మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి విచ్చేసి గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల అలుపెరుగని పోరాట ఫలితమే ఆగస్టు ఒకటి సుప్రీంకోర్టు తీర్పు అని తెలియజేశారు సుప్రీంకోర్టు తీర్పును మేము స్వాగతిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీ సాక్షిగా భారతదేశంలో మొట్టమొదట తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేసి మాదిగలకు మాదిగ ఉపకులాలకు సమన్యాయం చేస్తానని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను పక్కకు పెట్టి మాలలకు కొమ్ముకాస్తూ బానిసై ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తూ మాదిగలకు మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం చేస్తున్నారు దానిలో భాగంగా మందకృష్ణ మాదిగ జనవరి 27వ తారీఖున హైదరాబాద్ కేంద్రంగా మహాసభ లక్ష డబ్బులు లక్ష గొంతులతో అనే నినాదంతో పిలుపునివ్వడం జరిగింది. ఆ పిలుపు గౌరవ రేవంత్ రెడ్డి వర్గీకరణ చేస్తే విజయోత్సవ డప్పుగా మారుతుందని వర్గీకరణ చేయకపోతే రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చావు డబ్బుగా మోగుతుందని కృష్ణ మాదిగ తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చావు డబ్బా విజయోత్సవమా తెలుసుకోవాల్సిందిగా తన విజ్ఞతకే వదిలేస్తూ లక్ష డబ్బులు లక్ష గొంతుల మహాసభ విజయవంతం చేయడానికి గ్రామస్థాయి నుండి పునర్నిర్మాణం చేయవలసిందిగా పిలుపునిచ్చారని అంబాల చంద్రమౌళి మాదిగ తెలియజేశారు తదనంతరం గొర్లవీడు గ్రామ మాదిగ మహిళా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రకటించారు

గొర్లవీడు మాదిగ మహిళ కమిటీ అధ్యక్షురాలుగా
మేకల ఈశ్వరమ్మ మాదిగ.ఉపాధ్యక్షురాలుగా
ఉప్పునూతల లక్ష్మి మాదిగ.ప్రధాన కార్యదర్శిగా
చిరుపంగ రజిత మాదిగ.కార్యదర్శిగా
ఆకునూరి నర్సమ్మ మాదిగ.సహాయ కార్యదర్శిగా
మేకల కవిత మాదిగ .సంయుక్త కార్యదర్శిగా
మంతెన ప్రమీల మాదిగ .కోశాధికారిగా
సజ్జల లావణ్య మాదిగ.ప్రచార కార్యదర్శిగ
మేకల శారద మాదిగ .ముఖ్య సలహాదారులుగా
కాశి పాక ప్రవళిక మాదిగ .సిరికొండ దుర్గమ్మ మాదిగ .కార్యవర్గ సభ్యులుగా .
ఇనుగాల రజిత మాదిగ
మేకల మదనమ్మ మాదిగ
భూపాల ఈశ్వరమ్మ మాదిగ
ఆకునూరి రజిత మాదిగ
గాజుల కుమారి మాదిగ
భూపాల భారతి మాదిగ
.మండల కమిటీకి ప్రమోట్ అయినవారు
భూపాల పూలమ్మ మాదిగ
మేకల జయ మాదిగ
మేకల భాగ్యమ్మ మాదిగ
గుర్రం శ్యామల మాదిగ
దొడ్డే శారద మాదిగలను
ప్రకటించడం జరిగిందని అంబాల చంద్రమౌళి మాదిగ తెలియ చేశారు
ఈ కార్యక్రమంలో
ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి మండల అధ్యక్షులు చిరు పంగ చంటి మాదిగ
మండల నాయకులు
గుర్రం సమయ మాదిగ
సునీల్ మాదిగ
ముత్తయ్య మాదిగ
గొర్లవీడు గ్రామ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎంఎస్ ఎంవైఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# పుస్తకం భావితరాలకు ఆదర్శం

- పుస్తక పఠనం తేజో మదనానికి నిదర్శనం
- హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు డాక్టర్ యాకూబ్ షేక్, సెక్రెటరీ ఆర్ శ్రీనివాస్ (వాసు)
- నేటి నుంచి హైదరాబాద్ బుక్ ఫెయిర్ ప్రారంభం





హైదరాబాద్, డిసెంబర్18వుదయం (ప్రతినిధి): పుస్తక పఠనం భావితరాలకు ఆదర్శమని తేజోమదనానికి నిదర్శనమని హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు డాక్టర్ యాకూబ్ షేక్, సెక్రెటరీ ఆర్ శ్రీనివాస్ (వాసు) లు అన్నారు. హైదరాబాద్ బుక్ ఫేర్ 37వ సంవత్సరం నేటి నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బుక్ ఫెయిర్ అధ్యక్షులు డాక్టర్ యాకూబ్ షేక్, సెక్రెటరీ ఆర్ శ్రీనివాస్ (వాసు) తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. హైదరాబాద్ బుక్ ఫేర్ 37 సంవత్సరాలుగా పుస్తకాలను విస్తృతంగా సమాజంలోకి తీసుకెళుతూ తద్వారా అద్భుతమైన సమాజాన్ని నిర్మించడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. పుస్తకాలను అచ్చు వేయడం అమ్మడం అంటే మిగిలిన అన్ని రంగాల కంటే ఎక్కువగా సమాజ హితం కోరుకునేది అని తెలిపారు. అందువలన ప్రతి ఒక్కరు పుస్తక పఠనంపై మక్కువ పెంచుకోవాలని చిన్న నుంచి పెద్ద వరకు ప్రతి ఒక్కరు పుస్తక జ్ఞానాన్ని అవలంబించుకోవాలన్నారు. ఈ హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో బాల సాహిత్యం నుంచి ఢిల్లీ సాహిత్యం వరకు ఎన్నో పుస్తకాలు అద్భుతమైనటువంటి పునజీవనాన్ని ఇస్తున్నాయని అందుకు ఈ బుక్ ఫెయిర్ దోహదపడుతుందని తెలిపారు. ఇటువంటి బృహత్తరమైన కార్యక్రమానికి అనేక మంది మేధావులు రాష్ట్ర ప్రభుత్వం అండదండలు ఉన్నాయన్నారు. ప్రజల్లోకి మంచి సందేశం తీసుకెళ్లడమే మా ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. 35 సంవత్సరాలుగా అనేక డిగ్రీ కాలేజీలో తెలుగు బోధించిన కవి ని బుక్ ఫెయిర్ అధ్యక్షులుగా నియమించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ బుక్ ఫెయిర్ లో పిల్లలకు పెద్దలకు భాషా ప్రేమికులకు అన్ని రకాల చరిత్రలకు సంబంధించిన పుస్తకాలు లభిస్తాయని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ప్రత్యేక స్టాల్స్ ను ఏర్పాటు చేశామన్నారు. సమాజ హితం కోసం ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరూ మదుకు రావాలని విరివిగా ఈ బుక్ ఫెయిర్ లో భాగస్వామ్యం అవుతూ విస్తృతంగా ప్రచారం చేస్తూ విద్యార్థులను పుస్తకాల వైపు ఆకర్షితులయ్యే విధంగా చేయాలని పుస్తక ప్రాధాన్యత ఔన్నత్యాన్ని వివరించడం మార్గ నిర్దేశం చేయడం చేయాలన్నారు.హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఈ నెల 19 నుంచి 29వ తేదీ వరకు ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో జరగనున్న ఈ పుస్తక ప్రదర్శన గురువారం సాయంత్రం 5.00 గంటలకు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ లు ప్రారంభిస్తారు అని తెలిపారు.తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న 210 మందికిపైగా ప్రచురణకర్తలు, డిస్ట్రిబ్యూటర్లు పుస్తకాలను ప్రదర్శించనున్నారు. బుక్ ఫెయిర్ ప్రాంగణానికి దాశరథి కృష్ణమాచార్య. సభా కార్యక్రమాల వేదికకు బోయి విజయభారతి, పుస్తకాల ఆవిష్కరణ వేదికకు తోపుడుబండి పేర్లతో నామకరణం చేశామని తెలిపారు. సుమారు 350 స్టాళ్లను ఏర్పాటు చేశామని అందులో 171 తెలుగు స్టాల్స్, 135 ఇంగ్లీష్, 17 గవర్నమెంట్ స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు.రచయితలు సొంత రచనలు, ప్రచురణలను పాఠకులకు పరిచయం చేసుకునేందుకు ప్రత్యేకంగా రైటర్స్ స్టాళ్లు ఏర్పాటు చేశామన్నారు.

కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, సీనియర్ పాత్రికేయులు కె.రామచంద్రమూర్తి, విశ్రాంత ప్రొఫెసర్ ఆచార్య రమా మేల్కోటేలతో సలహా కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు . తెలంగాణ రుచులతో ఫుడ్ స్టాళ్లనూ ఏర్పాటు చేస్తున్నాం. పిల్లల కోసం ప్రత్యేక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నామని.పది రోజుల బుక్ ఫెయిర్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం ఈ పుస్తక పండుగకు సకలం సిద్ధంగా ఉందని పుస్తక ప్రియులు విద్యార్థులు ప్రజలు బుక్ ఫెయిర్ ను సందర్శించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి నారాయణ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి,శోభాన్ బాబు,జాయింట్ సెక్రటరీ సురి బాబు,తదితరులు పాల్గొన్నారు

# కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మహిళ నాయకురాలు మేరమ్మ

అలంపూర్ డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా మున్సిపాలిటీ కేంద్రంలో గత వారం రోజుల క్రితం ఆర్టీసీ బస్సు యాక్సిడెంట్ లో ప్రమాదానికి గురై కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి లో మరణించిన ఈయన సంతాప సభలో ఎన్ ఐ మేరమ్మ మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో బిల్ కలెక్టర్గా పనిచేస్తు, చాలీచాలని జీతంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. కనక ఇలాంటి కుటుంబాలను ప్రభుత్వం, ఎలక్ట్రిసిటీ సిబ్బంది, అధికారులు అన్ని విధాల ఆదుకోవాలని తెలిపారు. విద్యుత్ శాఖలో పని చేస్తున్నటువంటి ఒప్పంద ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



దండోరా సీనియర్ నాయకులు ఆంజనేయులు మాదిగ, దండోరా రాష్ట్ర నాయకులు డీకే సుందర్రాజు మాదిగ, టిఆర్ఎస్ నాయకులు అంజిబాబు, మీడియా మిత్రులు వి రాజు, వెంకట రాములు, కిష్టఫర్ పాల్గొన్నారు.

# ఆర్డీఎస్ నీళ్లతో ఆగమాగం..!

అలంపూర్ డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లాలోని సాగునీటిని అందించే ఆర్డీఎస్ కాలువ నీల్లు అధికమై కొంతమంది రైతులు ఆగమాగం అవుతున్నారు. రోడ్లు పూర్తిగా మునిగే విధంగా ఆర్డీఎస్ నీళ్ల ప్రవహిస్తున్నాయి. దీంతో రైతులు, ఆయా గ్రామాల ప్రజలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళ్తే మానవపాడు మండల పరిధిలోని నారాయణపురం గ్రామ శివారులో డీ-30 ఆర్డీఎస్ కాల్వ సైఫన్ పై భాగం నుంచి సాగునీరు ప్రవహిస్తుండడంతో గ్రామంలోకి నీళు ప్రవహిస్తున్నాయి. దీంతో రహదారులు సైతం కాల్వలను తలపిస్తున్నాయి. రైతు కళ్లాల్లోకి నీళ్లు ప్రవేశించడంతో గడ్డివాములు పూర్తిగా తడిసి ముద్దవుతున్నాయి. రోడ్ల వెంట నడవాలన్నా ఇబ్బందిగా మారిందని, ఎన్నోసార్లు తెలిపినా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఆర్డీఎస్ కాలువలో పేరుకుపోయిన సిల్క్ తొలగించకపోవడం వలన ఎప్పుడు పడితే అప్పుడు కాల్వకు నీళ్లు వదలడంతో సాగునీరు అధికమై కాలువపై భాగం నుండి నీళ్లు బయటకు వస్తున్నాయని, దీంతో గ్రామంలోకి కాలువ నీళ్ల ప్రవహిస్తుండడంతో ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. రైతు కళ్లాల్లోని వరిగడ్డి, మేతలు తడిసిపోవడంతో రైతులకు పరిహారం ఇప్పించాలని వేడుకుంటున్నారు. కాలువ నీళ్లు రోడ్లపై ప్రతిరోజు ప్రవహిస్తుండడంతో రోడ్లు కూడా పూర్తీగా దెబ్బతిన్నాయని, చాలామంది రైతులు నీళ్లలో వెళ్లలేక జారిపడుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్డీఎస్ అధికారులు, మండల అధికారులు స్పందించి ఆర్డీఎస్ కాలువను పరిశీలించాలని, నీళ్లు గ్రామంలోకి ఎలా వస్తున్నాయో నేరుగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా ఈ పరిస్థితి ఉందని గ్రామస్తులు అంటున్నారు.



# అన్నదాతలు అంతా మంచివారే....

### మంచి సహకారం అందిస్తున్నారు...
### విద్యుత్ సరఫరాలో అంతరాయం తగ్గించండి...
### ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి

మెట్ పల్లి డిసెంబర్ 18 (వుదయం విలేఖరి) అన్నదాతలు అంతా మంచివారు మంచి సహకారం అందిస్తున్నారని ట్రాన్స్ఫార్మర్ కమిటీ రైతు సంఘాల ద్వారా విద్యుత్ సంస్థకు బిల్లుల చెల్లింపు కెపాసిటర్ ల బిగించుకోవడం తదితర పనుల్లో సహకారుస్తున్నారని వారికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే బాధ్యత సంస్థలో ప్రతీ ఉద్యోగి తీసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి అన్నారు బుధవారం గోదూర్ 132కెవి సబ్ స్టేషన్ పరిధిలోని 33కెవి మెటుపల్లి వెంకట్రావుపేట్ ఇంటర్ లింకింగ్ లైన్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఎత్తు తక్కువగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ గద్దెలు పెంచాలని అవసరమున్న చోట మధ్యంతర స్తంబాలు వేసి వేలాడే తీగలు సరి చేయాలని ప్రతీ నెలా 10 శాతం ట్రాన్స్ఫార్మర్ ల నిర్వహణ చేపట్టి సరి చేయాలన్నారు రాబోయే మూడు నెలల్లోపు జగిత్యాల జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా నిలబెట్టాలని ఆదేశించారు

ఈకార్యక్రమంలో సీఈ లు అశోక్ తిరుమల్ రావు ఎస్ఈ లు శాలియా నాయక్ శ్రీనివాస్ డీఈ లు గంగారాం రవీందర్ గోపీకృష్ణ ఏడీఈ దురిశెట్టి మనోహర్ ఏఈ లు సిబ్బంది పాల్గొన్నారు

# మద్యం తాగి వాహనాలు నడపవద్దు



జన్నారం,డిసెంబర్ 18(వుదయం విలేఖరి) మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని జన్నారం మండల ఎస్సై రాజ వర్ధన్ అన్నారు. బుధవారం సాయంత్రం జన్నారం పట్టణ శివారులోని జింకల పార్క్ వద్ద ఉన్న ప్రధాన రహదారిపై పోలీసులతో కలిసి వాహనాలను తనిఖీ చేశారు.వాహనాలను వేగంగా నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, వాహనాలను మెల్లగా నడపాలన్నారు. ప్రతి డ్రైవర్ విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి, ఇన్సూరెన్స్ కాగితాలను వెంట ఉంచుకోవాలాన్నారు.


# కీర్తి షాపింగ్ మాల్ ను ప్రారంభించిన సినీనటి డింపుల్ హయాతి



అలంపూర్ డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో బుధవారం రోజు అయిజ కొత్త బస్టాండ్ సమీపంలో జోల్లన్న కాంప్లెక్స్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన కీర్తి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీనటి డింపుల్ హయతి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయిజ పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన కీర్తి షాపింగ్ మాల్ లో అన్ని రకాల చీరలు, పిల్లలకు డ్రెస్సులు, రెడీమేడ్ డ్రెస్సులు అతి చౌకగా దొరుకునని తెలిపారు. సంక్రాంతి, క్రిస్మస్, నూతన సంవత్సరం పండుగ లకు సరసమైన ధరలతో విక్రయిస్తున్నారని తెలిపారు. మొదటి రోజు డిస్కౌంట్ ఉన్నందున ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి బట్టలను విక్రయించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో జంగిల్ టేల్స్ అనుభవంతో ఈ క్రిస్మస్‌లో మీలోని జంతు ప్రేమికులను తట్టిలేపండి





హైదరాబాద్: అడవికి ప్రాణం పోసే ప్రపంచంలోకి అడుగు పెట్టండి! ఈ డిసెంబర్‌లో, నెక్సస్ హైదరాబాద్ మాల్ షాపర్‌లను మంత్రముగ్ధులను చేసే జంగిల్ టేల్స్ డెకర్‌ను ఆస్వాదించడానికి ఆహ్వానిస్తుంది. గర్జించే సింహాల నుండి మహోన్నతమైన జిరాఫీల వరకు, ఇంటరాక్టివ్ వైల్డ్ యానిమల్ ఇన్‌స్టాలేషన్‌లతో, ప్రతి మూల అడవికి జీవం పోస్తుంది, అన్ని వయసుల సందర్శకులను ఆకట్టుకుంటుంది. విద్యతో కూడిన వినోదాన్ని మిళితం చేస్తూ డిసెంబర్ 18న ప్రారంభమైంది.అన్ని వయస్సుల సందర్శకులను ఆకట్టుకునే రీతిలోని ది జంగిల్ టేల్స్ ప్రతి ఒక్కరికీ ఏదో ఒకదాన్ని అందిస్తుంది. మీరు కాన్వాస్ పెయింటింగ్, మనీ బ్యాంక్ పెయింటింగ్, ఫ్రిజ్ మాగ్నెట్ పెయింటింగ్, ఫేస్ పెయింటింగ్ మరియు క్రిస్మస్ ట్రీ మేకింగ్ వర్క్‌షాప్‌ల వంటి ప్రత్యేకమైన అంశాలను సృష్టించగల అడవి-ప్రేరేపిత వర్క్‌షాప్‌లతో మీ సృజనాత్మకతను వెలికి తీయండి. ప్రియమైనవారితో సరదాగా గడిపేటప్పుడు గుర్తుండిపోయే జ్ఞాపకాలను సృష్టించడానికి ఇది ఒక గొప్ప మార్గం.క్రిస్మస్ సమీపిస్తున్న వేళ, పండుగ సంతోషాన్ని వ్యాప్తి చేయటానికి మాల్ సన్నద్ధమవుతుంది! డిసెంబర్ 20న క్రిస్మస్ కరోల్, డిసెంబర్ 24న శాంటా నుండి గిఫ్ట్, డిసెంబర్ 25న ఆఫ్రికన్ కాంగో డ్రమ్ ఆర్టిస్ట్‌లతో జంగిల్ కార్నివాల్‌ను ఆస్వాదించండి. ఈ డిసెంబర్‌లో, మరపురాని సాహసాలు, పండుగ వినోదం మరియు ఉత్తేజకరమైన షాపింగ్ రివార్డ్‌ల కోసం నెక్సస్ హైదరాబాద్ మాల్‌కి వెళ్లండి! గ్లోబల్ ఎడ్జ్ స్కూల్, స్మాష్, హల్దీరామ్స్ మరియు అగోరా ఆఫ్ కలర్స్ దీనికి స్పాన్సర్ చేస్తుంది.

ఈవెంట్ వివరాలు: ఏమిటి: జంగిల్ టేల్స్ఎక్కడ: నెక్సస్ హైదరాబాద్ మాల్, ఎప్పుడు: 18 డిసెంబర్ 2024 నుంచి 2 ఫిబ్రవరి 2025 వరకూ

# అంగరంగ వైభవంగా దివ్యపడినెట్టాంబడి మహా పడిపూజ మారుమోగిన శరణు ఘోష







రామకృష్ణాపూర్/ డిసెంబర్ 18(వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గురు స్వామి గడ్డం రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజ మహోత్సవంలో భాగంగా ప్రధాన పూజారులు అంబా ప్రసాద్, శరత్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, అలంకరణ హారతి మంత్రపుష్పం లక్ష్మీ గణపతి నవగ్రహ రుద్ర హోమం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు . మధ్యాహ్నం అయ్యప్ప మాల దారులకు భిక్ష, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు నిర్వాహకులు. సాయంత్రం గురుస్వామి రమేష్ ఆధ్వర్యంలో పదునెట్టాంబడి కలశ పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని భక్తి కీర్తనలతో ఆలకిస్తూ మెట్ల పూజలో భక్తిపారవశ్యంలో మునిగిపోయారు అయ్యప్ప స్వాములు కటుకూరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నటరాజ్, లంక రామస్వామి, ప్రవీణ్, జయంత్, జగన్, సాగర్, భక్తులు.భక్తుల నోట స్వామియే శరణమయ్యప్ప శరణు ఘోషతో మారుమోగిపోయింది దేవాలయ ప్రాంగణం. అనంతరం స్వాములు అల్పాహారం, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జి ప్లస్ త్రీ లిఫ్టు సౌకర్యంతో అక్రమ నిర్మాణం

- ప్రజా ప్రభుత్వంలో ఆదాయానికి గండి
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణం పై స్పందించేది ఎవరు ?
- పంచాయతీలపై పర్యవేక్షణ వేసే అధికారే లేరా ?
- పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకోరా
- లేక ఎవరు ఏమి చెప్పినా మా పని మేమే చేస్తామని తీరా
- జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తి కావస్తున్న పంచాయతీ అధికారులకు తెలవదా
- పంచాయతీలో ఏం జరుగుతుందో తెలుసుకునేది ఎవరు?



భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 18( వుదయం ప్రతినిధి ):విద్యానగర్ గ్రామపంచాయతీలో కేరాఫ్ అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ జి ప్లస్ నిర్మాణంతోపాటు లిఫ్టు సౌకర్యంతో అక్రమ నిర్మాణం కడుతున్న అధికారులకు కనిపించడం లేదా అని పలువురు విమర్శిస్తున్నారు. పంచాయతీలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనా అనే సందేహం వ్యక్తం కాక తప్పదు. పర్యవేక్షణ ఉంటే జి ప్లస్ త్రీ తో పాటు లిఫ్ట్ సౌకర్యంతో కడుతున్న ఎవరి కళ్ళకు కనిపించలేదా కనిపించిన ఎవరు ఏమి చర్యలు ఎందుకు తీసుకోలేకపోయారు దీని వెనుక ఎవరున్నారు. ఏ నాయకులకు భయపడి పంచాయతీ మండలాధికారులు పంచాయతీలలో పర్యవేక్షించలేక పోతున్నారు. పంచాయతీలకు ఆదాయానికి గండి కొట్టాలని చూస్తున్న నాయకులు ఎవరు. వారి ఒత్తిడి తోటే ఇటువంటి అక్రమ నిర్మాణాలను చూచి చూడనట్లు అధికారులు వదిలేస్తున్నారా . పంచాయతీ ఆదాయాలకు గండి కొడుతున్న నాయకులని మండల పంచాయతీ అధికారులను జిల్లా అధికారులు ఒకసారి వీరిపై దృష్టి పెడితే బాగుంటుంది.ఏదేచ్ఛగా సాగుతున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు 1/70 ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి బహుళ అంతస్తుల నిర్మాణంతోపాటు లిఫ్టు సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నప్పటికీ పంచాయతీ అధికారులు కానీ మండల అధికారులు కానీ జిల్లా అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో పలువురు ప్రజా ప్రభుత్వం పై విమర్శలకు దిగుతున్నారు .

చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల రాంనగర్ ఏరియాలో ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతు బహుళ అంతస్తుల నిర్మాణం కొనసాగిస్తున్నారు. 1/70 యాక్ట్ చట్టం ప్రకారం బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టరాదని నిబంధనలు ఉన్నప్పటికీ, అవేమీ పట్టనట్లుగా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తూనే ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఆయన స్పందించి అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్న ప్రజలు.

# ఆర్టీసీ డ్రైవర్లు ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించరాదు

ఆర్టీసీ డిఎం కు వినతిపత్రం అందజేసిన అడ్వొకేట్లు




అలంపూర్ డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగినటువంటి బస్సు ప్రమాదాల్లో 2 వ్యక్తులు మరణించడం జరిగినది. ఆర్టీసీ బస్సు డ్రైవర్లలో కొంతమంది నిర్లక్ష్యపు డ్రైవింగ్, ప్రయాణికులు ఎడల బస్సు డ్రైవర్లు వ్యవహరిస్తున్న తీరును గూర్చి జోగులాంబ గద్వాల జిల్లా ఆర్టిసి ఇన్చార్జి డిపో మేనేజర్ వేణుగోపాల్ కి అడ్వొకేట్లు కార్గిల్, నారాయణ సునీల్ వినతి పత్రం అందజేశారు. ఎవరైతే ప్రజా రవాణాలో విధులు నిర్వహిస్తూ ప్రయాణికులకు వ్యతిరేకంగా, దురుసుగా వ్యవహరిస్తున్నారో వారిపైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఐజా టు గద్వాల, ఐజా టు కర్నూలు రూట్లలోని బస్సుల వేగాన్ని కూడా నియంత్రించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

# న్యాయవాది మురళిని సన్మానించిన బీసీ సంఘాలు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వూదయం బ్యూరో బోడపాటి వరప్రసాద్



రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ నుపలు బీసీ సంఘాలు బుధవారం ఘనంగా సన్మానించాయి రామచంద్రపురం తాలూకా శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు కట్టా సూర్యనారాయణ శెట్టిబలిజ ప్రముఖుడు రాయుడు చందర్రావు మేడిశెట్టి శేషారావు రిటైర్డ్ జడ్జి దొమ్మేటి సుధాకర్ బీసీ ఉద్యోగ సంఘ గౌరవ అధ్యక్షుడు కాలా త్రినాథ్ తదితరులు మాట్లాడుతూ రామచంద్రపురం జిల్లా కోర్టు తీసుకురావడం చారిత్రక విజయంఅ ని ఈ ఘనత సాధించిన మురళి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు

ఎందరో ప్రముఖ న్యాయవాదులు సీనియర్ న్యాయవాదులు రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పని చేసినప్పటికీ యువ న్యాయవాది పిల్లి మురళీమోహన్ వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ ఘనత సాధించడం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో వాసంశెట్టి శ్యామ్ మేడిశెట్టి సూర్యనారాయణ బై లపూడి రామకృష్ణ కట్టా సత్యానందం కడలి రాంపండు దంగేటి భద్రరావు పలువురు న్యాయవాదులు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# జల యజ్ఞం తో అన్ని గ్రామాలకు సాగు నీరు అందించాలి ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య ను కోరిన మోటకొండూర్ మండల ప్రజలు



%యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : డిసెంబర్ వుదయం ప్రతినిధి : జల యజ్ఞంలో బాగంగా గోదావరి జలాలను మోటకొండూరు మండలంలోని అన్ని గ్రామాలకు సాగు నీరు అందించి చెరువులు నింపాలని గిరిబోయిన గూడెం, మేడికుంటపల్లి, రాయకుంటపల్లి, గంగబాయి, వర్టూర్, దుర్సుగానిపల్లె, చందేపల్లి, సింగారం, చామాపూర్, తేర్యాల వరకు అన్ని చెరువులను గోలుసుకట్టు ద్వారా నింపాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య ను కోరారు. స్పదించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇరిగేషన్ అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడుతూ తక్షణమే సర్వే నిర్వహించి ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ తండ రంగయ్య, మాజీ జడ్ పి టి సి లు కోంతం మోహన్ రెడ్డి, గంగపురం మల్లేశ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాని సుబ్రహ్మణ్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదుల్ల సురెందర్ రెడ్డి, కంకాల ఎలేందర్, భూమండ్ల శ్రీనివాస్, రాజశేఖర్, మల్లయ్య, కొల్లూరి యాదగిరి, కోరటికంటి శ్రీదర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్



గద్వాల డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) మున్సిపాలిటీలకు వచ్చే ఆదాయాలను పక్కాగా నిర్వహించి, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల, ఐజ, అలంపూర్, వడ్డేపల్లి మున్సిపాలిటీలకు మంజూరైన నిధులు, వాటి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. 15వ ఫైనాన్స్, సీఎం అష్యూరెన్స్ ఫండ్, పన్నులు, గృహ నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చిన ఆదాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఆదాయాన్ని సరైన అకౌంటింగ్ ప్రక్రియలతో నిర్వహించి, చార్టెడ్ అకౌంటెంట్ల ద్వారా ఎప్పటికప్పుడు ఆడిట్ చేయించాలన్నారు. నిధులను ఇతర పనులకు మళ్లించకుండా పద్ధతి ప్రకారం ఖర్చు చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల వేగవంతం వివిధ స్కీముల నుండి వచ్చిన నిధుల ద్వారా చేపట్టిన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా స్వచ్ఛ భారత్ నిధుల కింద చేపట్టిన మరుగుదొడ్లు, పబ్లిక్ టాయిలెట్స్, కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేపట్టిన పనులను త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని, పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వారం వరకు నిధుల వివరాలను సమగ్రంగా అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, మున్సిపల్ కమిషనర్లు, డిఇలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



గద్వాల డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) బుధవారం గద్వాల్ మున్సిపాల్టీలో వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నది అగ్రహారంలో ఉన్న గద్వాల్ పట్టణంలో నీటి సరఫరా స్కీమ్ క్రింద చేపట్టిన ఫిల్టర్ ప్లాంట్‌ను సందర్శించి, అందులోని అన్ని విభాగాలను పరిశీలించారు. అమృత్ 2.0 పథకం కింద ప్రతిపాదిత కొత్త వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్,5 ఎమ్ ఎల్ డి సామర్థ్యంతో నిర్మించబడే ప్లాంట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంబారీ టౌన్‌షిప్ పనులను పరిశీలించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం హామీ నిధుల కింద జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.

నల్లకుంటలో నిర్మాణంలో ఉన్న మల్టీపర్పస్ ఆడిటోరియం పనులను సందర్శించి,ఆడిటోరియం నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంపౌండ్ వాల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తేరుమైదనం, కృషవేణి చౌక్ సమీపంలో వున్న అండర్ గ్రౌండ్ వర్షపు నీటి కాలువలను పరిశీలించారు. పనులన్నీ వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని మున్సిపల్ ఇంజనీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హేల్త్ డి.ఈ మల్లేష్, మున్సిపల్ ఎ.ఈ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అవమానిస్తారా...?

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానించడన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్లో బుధవారం అంబేద్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమైనవని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు అమిత్ షా కేంద్ర హోం మంత్రి కాగలిగారన్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు బిజెపి నాయకులకు రాజ్యాంగం పట్ల గౌరవం లేదని వారికి ఉన్నదల్లా మనువాద సంస్కృతి మాత్రమేనని జువ్వాడి కృష్ణారావు అన్నారు బిజెపి నాయకులు రాచరిక పాలన కోరుకుంటున్నారని రాజులు కాకుండా ప్రజలు పాలకులుగా మారే వ్యవస్థ భారత రాజ్యాంగం కల్పించిందని రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ పట్ల బిజెపి నాయకులకు చిన్నచూపు ఉందన్నారు భరత జాతి గర్వించదగ్గ గొప్ప మేధావి అంబేద్కర్ అని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈ విలేకరుల సమావేశంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రణయ్ వాసం అజయ్ హరీష్ ముక్కెర రాజేష్ సందీప్ రిజ్వాన్ వెంకటరెడ్డి మ్యాకల నర్సయ్య తెడ్డు విజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ అరవింద్ లేక కు స్పందించిన కేంద్రమంత్రి జయశంకర్...

**–కేంద్ర మంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ అరవింద్**

కోరుట్ల డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) దుబాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలంగాణ వలస కార్మికులు ముగ్గురు ప్రవాస వాసిలా డెడ్ బాడీ తెలంగాణ కు తరలించాలని కేంద్ర మంత్రి లేక ద్వారా విన్నవించిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ లేక కు కేంద్రమంత్రి జయశంకర్ స్పందించినట్లుఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు డిసెంబర్ 15వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో దుబాయిలో దార్విస్ కంపెనీ 83 మంది కార్మికులు అజ్మన్ నుండి కోర్ఫక్కన్ వెళ్లే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మంది భారతీయులు మృత్యువాత చెందగా ముగ్గురు తెలంగాణ వాసులు మృత్యువాత చెంది తీవ్ర గాయాల పాలైన తెలంగాణ వాసులను ఆదుకోవాలని ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్ర మంత్రి జయశంకర్ తో మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రగాఢ సానుభూతి తెలియజేసి గాయపడిన వారిని కూడా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు మృతి చెందిన వారి డెడ్ బాడీల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని గాయపడిన వారికి హాస్పిటల్ లో చికిత్స అందించాలని విన్నవించగా తక్షణమే స్పందించి డిసెంబర్ 16వ తేదీ తగు ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి జయశంకర్ కు ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక చట్టాల ప్రకారం బాధిత కుటుంబ సభ్యులకు పరిహార ఇవ్వాలని ఆ లేఖలో పేర్కొన్నారు చనిపోయిన వారి మృతదేహాలను తక్షణమే పంపిస్తామని బాధిత కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని సీరియస్ గా ఉన్న వారిని ఐసీఏలో మిగతా వారిని ఆయా శాఖల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ సంబంధిత అధికారులు జయశంకర్ కు లేక ద్వారా తెలిపారని అందుకు ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్ర మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఆపత్కాలంలో తక్షణమే స్పందించి చనిపోయిన వారి డెడ్ బాడీలను తెప్పించేందుకు గాయపడిన వారిని చికిత్స చేపిస్తున్న నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కు అభినందనలు వెల్లువెత్తాయి

# ఖోఖో క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ...

**–భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్**



కోరుట్ల డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో జరుగుతున్న సిఎం ఖోఖో టోర్నమెంట్ కి కోరుట్ల పట్టణానికి చెందిన పలువురు ఖోఖో క్రీడాకారులు ప్రతినిత్యం కోరుట్ల నుండి వెళ్లి క్రీడలను ముగించుకొని వహిస్తున్న క్రీడాకారులకు బుధవారం కోరుట్ల పట్టణ బీమునిదుబ్బ లో గల సురభి నవీన్ కుమార్ స్వగృహంలో స్పోర్ట్ కిట్లను ప్రధానం చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈకార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు ఖోఖో మండల అధ్యక్షులు పెండం గణేష్ ఉపాధ్యక్షులు జీ రవీందర్ వి రాజు మండల ప్రధాన కార్యదర్శి వాసం నవీన్ కుమార్ కోశాధికారి వి సంజయ్ కుమార్ శంకర్ రాజేష్ భారతీయ జనతా యువ మోర్చా పట్టణ అధ్యక్షులు కలాల సాయి చంద్ బీజేపీ రాష్ట్ర జిల్లా పట్టణ వివిధ శాఖల పదాధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంతో నిరుపేదల కల సాకారం....

**–ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



కోరుట్ల డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో జగిత్యాల పట్టణ 36వ వార్డుకి చెందిన చేట్పల్లి కిషన్ విమల దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ రాధిక దంపతులు మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దశాబ్దన్నర క్రితం అర్బన్ హౌసింగ్ కాలని ఏర్పాటు చేయటం జరిగిందని గత ప్రభుత్వంలో 4520 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూం ఇండ్ల పాత బకాయిలు మౌలిక సదుపాయాలు డ్రైనేజీ లు సెప్టిక్ ట్యాంక్ కరెంటు నీటి వసతుల కోసం దాదాపు 66 కొట్ల నిదులు మంజూరు చేయటం జరిగిందన్నారు గత ప్రభుత్వంలో కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్ల ను ఏ నియోజకవర్గంలో కూడా నిర్మించలేదని కేవలం జగిత్యాల లో మాత్రమే 4520 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు ప్రజల డబ్బు ప్రజల అవసరాలు అభివృద్ధి కి కేటాయించడం ప్రజా ప్రతినిదులు భాధ్యత అన్నారు అతి త్వరలోనే డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు కల్పన పనులు పూర్తి చేసి లబ్ధిదారులందరికీ అందించే విధంగా ప్రయత్నం చేస్తానన్నారు ఇట్టి నూతన గృహ ప్రవేశానికి ఆహ్వానించిన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి ఏఈ శరన్ నాయకులు ప్రబాత్ సింగ్ ఠాగూర్ శ్రీరామ్ బిక్షపతి పోతూనుక మహేష్ రంగు మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని వెంటనే రెగ్యులరేషన్ చేసి మినిమం పే స్కేల్ అమలు చేయాలి...

**–ప్రతి ఉద్యోగి జీవిత బీమా 20 లక్షలు ఆరోగ్య బీమా 10 లక్షలు సౌకర్యం కల్పించాలి..**
**–ఎన్నికల హామీని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలి...**
**–భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి**



కోరుట్ల డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ స్థానిక తాసిల్ చౌరస్తా వద్ద గల ధర్నా చౌక్ లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు గత పది రోజులుగా నిర్వహిస్తున్న నిరవదిక సమ్మెకు హాజరై సంఘీభావం తెలియజేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి అనంతరం అమే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష అభియాన్ లో ఏళ్ల నుంచి సేవలందించిన 20 వేల మంది ఉద్యోగులను క్రమబద్ధీకరించి వారికి న్యాయం చేయాలన్నారు ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వ శిక్ష అభియాన్ పథకంలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును రెగ్యులర్ చేస్తామని వేతన పెంపు అమలు చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విమర్శించారు జగిత్యాల నియోజకవర్గంలో ఉన్న ఇద్దరు నాయకులు చట్టసభల్లో ఉన్నారు కానీ వారు మాత్రం సమగ్ర శిక్ష ఉద్యోగుల గురించి కనీసం గొంతు విప్పడం లేదు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు పక్కనే ఉన్న రాష్ట్ర ప్రభుత్వం వారిని చర్చలకు పిలిచి సమ్మె విరమించేలా కృషి చేసి వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నామని లేని యెడల భారతీయ జనతా పార్టీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు అన్ని విధాలుగా తోడుగా ఉండి పోరాటాన్ని కొనసాగిస్తామని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి బీర్పూర్ మండల అధ్యక్షులు అడెపు నర్సయ్య జగిత్యాల పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్ పవన్ సింగ్ జగిత్యాల పట్టణ ఇన్చార్జ్ మ్యాదరి అశోక్ బీర్పూర్ మండల ఇంచార్జ్ పాత రమేష్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజాం మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు మామిడాల రాజగోపాల్ కాశెట్టి తిరుపతి భారతీయ జనతా పార్టీ మండల పట్టణ పదాధికారులు మహిళా మోర్చా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

# పల్లె ప్రకృతి వనం వైకుంఠధామం సందర్శన...

**–జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



మేట్ పల్లి డిసెంబర్ 18 (వుదయం విలేఖరి) బుధవారం మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో పల్లె ప్రకృతి వనాన్ని వైకుంఠధామం మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించాలని వివిధ పండ్ల మొక్కలను పూల మొక్కలను పెంచాలని సూచించారు వైకుంఠధామంలో తిరుగుతూ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని స్నానాల గదులు శుభ్రపరచాలని ఎంపీడీవో ఎంపీఓ ను ఆదేశించారు అలాగే డంపింగ్ యార్డ్ కంపోస్ట్ షెడ్ పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని అధికారులకు ఆదేశించారు ఈకార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ ఎమ్మార్వో ఎంపీడీవో ఎంపీఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# చౌలమద్ది కోరుట్ల ప్రాథమిక పశు వైద్యం కేంద్రాల సందర్శన...

**–జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



కోరుట్ల డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) తేదీ 18 12 2024 బుధవారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మెట్పల్లి మండలంలోని చౌలమద్ది గ్రామంలో గల ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని అస్మికంగా సందర్శించారు ఇట్టి సందర్శనలో భాగంగా ప్రాథమిక పశువైద్య కేంద్రంలో జరుగుతున్న పశువైద్య సేవలు గురించి ఆరాతీశారు అలాగే పశువైద్య కేంద్రంలో రిజిస్టర్ లను తనిఖీ చేస్తూ పశు వైద్య ఆరోగ్య కేంద్రంలో ఉన్న అన్ని వసతుల గురించి అడిగి తెలుసుకుని ఆరోగ్య కేంద్ర ప్రాంతాన్ని పరిశీలించారు ముఖ్యంగా వ్యాక్సిన్ స్టోరేజ్ మందుల యొక్క స్టోరేజ్ ని సందర్శించారు మందుల యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రస్తుతం శాఖ పరంగా జరుగుతున్న అఖిలభారత పశుగణన మండలంలో ఏ విధంగా సాగుతుందో తెలుసుకొని ఆన్లైన్లో దాని పరిశీలించారు పశుగణన ప్రతి గ్రామంలో కచ్చితంగా చేయాలని చెబుతూ దాన్ని త్వరితగతంగా పూర్తి చేయుటకు ఆదేశాలు ఇచ్చారు తర్వాత వ్యాక్సినేషన్ ప్రోగ్రాం కింద చేపట్టిన పలు టీకాల వివరాలను రిజిస్టర్ లో మాత్రమే కాకుండా ఆన్లైన్లో నమోదు గురించి వెరిఫై చేశారు అనంతరం పశువైద్య సేవలు మరింత పెంచాలని కృత్రిమ గర్భోత్పత్తి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మేలు జాతి అభివృద్ధి జరిగేటట్టు చూడాలని ఆదేశించారు అనంతరం జిల్లా కలెక్టర్ కోరుట్ల పట్టణంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని సందర్శించి ప్రాథమిక పశువైద్య కేంద్రం మొదటి అంతస్తులో ఉండడం వల్ల పశుపోషకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పూర్తి ఏర్పాట్లు చేయాలని మండల తాహసిల్దార్ పట్టణ కమిషనర్ ను ఆదేశించారు అలాగే కోరుట్ల మండల పశు వైద్యాధికారిని కూడా తాసిల్దార్ తో కలిసి కోరుట్ల పట్టణంలో తాత్కాలిక నిర్వహణకు అనువైన ప్రభుత్వ భవనాన్ని ఏర్పాటు చేయమని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్ సహాయ సంచాలకులు డాక్టర్ బి నరేష్ పశువైద్య కేంద్ర పశు వైద్యాధికారి డాక్టర్ మనీషా డాక్టర్ సంతోష్ పశు వైద్య సిబ్బంది మెట్పల్లి ఆర్డీవో శ్రీ శ్రీనివాస్ కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ సంబంధిత తహసిల్దారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్న కూన గోవర్ధన్



మెట్ పల్లి డిసెంబర్ 18 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం కొత్త ధామ్రాజు పల్లి గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రెడ్డితో పాటు మామిడి రాజశేఖర్ రెడ్డి కాటిపల్లి ఆదిరెడ్డి పన్నాల లక్ష్మీనారాయణ రెడ్డి ప్రభాకర్ దామెర రాజశేఖర్ రెడ్డి ఎలెటి వినోద్ రెడ్డి అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణప్రాసనకు అపూర్వ స్పందన...



కోరుట్ల డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల కోరుట్ల దేవా ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ లో స్వర్ణపాసన శిబిరాన్ని ప్రతినెల నిర్వహిస్తుంటారు ఈ స్వర్ణ ప్రాసన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లలకు వినియోగిస్తున్నారు స్వర్ణప్రాసన యొక్క ప్రయోజనాలు మేధస్సు జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని శారీరక బలం సత్వను పెంచుతుందని రోగనిరోధక శక్తిని పెరుగుదలను పెంచుతుందని శారీర కణజాలాలను పునరుజ్జీవింప చేస్తుందని తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ నుండి రక్షణ కల్పిస్తుందని వెచ్చదనం జీర్ణక్రియ ఆకలిని ప్రోత్సహిస్తుందని ఇట్టి స్వర్ణ ప్రాసన శిబిరాన్ని బుధవారం నిర్వహించగా పట్టణంలోని సుమారు 200 మంది చిన్నారులు వినియోగించుకోవడం జరిగిందని తరచూ జలుబు దగ్గుబారిన పడటం జీర్ణక్రియ అస్వస్థలు ఇమ్యూనిటీ తగ్గడం ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాపకశక్తి మందగించడం మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణ ప్రాసన అమృతంగా పనిచేస్తుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాసన చుక్కలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలియజేశారు

# సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకాలు...

**–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) సీనియర్ సిటీజన్స్ సమాజ మార్గదర్శకులని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు కలెక్టర్ ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 డైరీలను వృద్ధుల సంరక్షణ చట్టం పిలుపు మాస పత్రికలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆవిష్కరించారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటీజన్స్ అయిన తల్లిదండ్రులను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి డివిజన్లలో ఆర్డీవోలు వయోధికుల కేసుల సత్వర పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారని తమ అసోసియేషన్ తరపున కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు పి హన్మంత రెడ్డి ఎండి యాకూబ్ కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు ఎండి జబ్బార్ ఎండి ఇక్బాల్ దిండిగాల విఠల్ తదితరులు పాల్గొన్నారు

# గద్వాల కోర్టు తరలింపుపై కుట్రలు ఆగాలి .!!!!



(గద్వాల డిసెంబర్ 18 వుదయం ప్రతినిధి): గద్వాల్ కోర్టును పట్టణం నుంచి పూడూర్ శివారుకు తరలించేందుకు ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్న తీరును బీఆర్ఎస్ నేత రంగం జయపాల్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. "కోర్టు పట్టణ అభివృద్ధికి ఒక కీలక భాగం. దానిని శివారుకు తరలించడం, ప్రజల న్యాయ హక్కులకు తూట్లు పొడిచే చర్య'' అని మండిపడ్డారు.లిగద్వాల్ ప్రజలు కోర్టు పట్టణంలో ఉండాలని ఏకగ్రీవంగా కోరుతున్నా, ఎమ్మెల్యే తన స్వార్థ ప్రయోజనాల కోసం శివారుకు తరలించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇది భూమి మాఫియాలకు లాభాలు చేకూర్చే కుట్ర మాత్రమే" అని విమర్శించారు. "పట్టణ ప్రజల న్యాయ సేవలకు అనేక ఇబ్బందులు కలిగే ఈ తరలింపు నిర్ణయాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు" అని పేర్కొన్నారు.లి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల మధ్య చిచ్చు పెట్టడం ద్వారా, సమస్యను మరింత తీవ్రమవ్వడంతో పాటు, పట్టణ అభివృద్ధి పట్ల ఎమ్మెల్యేకి ఉన్న ఉదాసీనతను నిలదీశారు. న్యాయ వ్యవస్థను తన రాజకీయ గేమ్స్ కోసం వాడుకోవడం తగదు. కోర్టు పట్టణంలో కొనసాగడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి అని రంగం జయపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. గద్వాల ప్రజల ఆకాంక్షలను అణగదొక్కే ఈ కుట్రలను ప్రజలు ఎప్పటికీ సహించరు. వారి విశ్వాసాన్ని వంచించిన ఎమ్మెల్యేకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారు" అని రంగం జయపాల్ రెడ్డి హెచ్చరించారు.


# దిల్ రాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజా జన్మదినం సందర్భంగా బుధవారం ఆయనను కలిసి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

# ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష.

**–జిల్లా అధ్యక్షుడు కొత్తూరి. రవీందర్.**
**–డిసెంబర్ 18 భూపాలపల్లి వు దయం ప్రతినిధి.**



డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాలమేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రం లో నిరుపేదలైన బిసి, ఎస్సీ, ఎస్టి %ఢ% ఈ బి సి ప్రజలకు విద్య,వైద్యం,ఉపాధి, భూమి,ఇల్లు సాధన కై ఆమరణ నిరాహారదీక్షకు , బిసి నాయకులు భీమనాదుని సత్యనారాయణ ,ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కేతిరి రమేష్,అంగిడి ఓదెలు, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు లావుడ్య మధుకర్ నాయక్,ఎస్సీ, ఎస్టీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఆశడపు రంగయ్య,చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ కనకం మల్లయ్య , ఎం జె ఎస్ జిల్లా కన్వీనర్ బోయిని జగన్ హాజరై.. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ కి పూలమాలవేసి ఆమరణ దీక్ష ను ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి,జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్,చిట్యాల మండల నాయకులు పుల్ల అశోక్,కాటారం మండల అధ్యక్షులు కోరాల్ల శ్యామ్,ఘనపూర్ మండల కన్వీనర్ స్వామినాధన్,మొగుళ్ళ పల్లి మండల నాయకులు దూడపాక శ్రీకృష్ణ,వివిధ మండల నాయకులు దూడపాకరాజు,వడ్డే పల్లి శ్రీనివాస్ ,పంగ మహేష్, చిర్ర శ్రీకాంత్,మంతెన రవీందర్,కొరాళ్ళ శ్రీకాంత్,చిట్యాల సాయి,నేరెళ్ల రమేష్,రత్న రమేష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని హడావిడిగా కాకుండా, జాగ్రత్తగా చేయాలి

**–జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్గొండ డిసెంబర్ 18(వుదయం ప్రతినిధి): ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని హడావిడిగా కాకుండా, జాగ్రత్తగా చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సర్వే బృందాలను ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి మండలం గుర్రపు తండా గ్రామ పంచాయతీ పరిధి లోని దర్గా తాండ లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన ను తనిఖీ చేశారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారు ఫోటోతో సహా, ఇల్లు మొత్తం కవర్ అయ్యే విధంగా ఫోటోలు తీయాలని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని ఉండి వలస వెళ్లిన వారికి ఫోన్ లేదా ఇతర మార్గాల ద్వారా సర్వే సమాచారం తెలియజేసి తక్షణమే గ్రామానికి వచ్చి వివరాలను ఇచ్చే విధంగా సమాచారం అందించాలని చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటీలకు ఎవరైనా గతంలో దరఖాస్తు చేసుకోనట్లయితే ప్రస్తుతం ఎం పి డి ఓ కార్యాలయాలాలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మీ– సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. సర్వే సందర్భంగా పూర్తి వివరాలను అప్లోడ్ చేయాలని, ఎవరైనా దరఖాస్తు దారు అందుబాటులో లేనట్లయితే పాక్షికంగా అప్లోడ్ చేసి, అనంతరం ఎట్టి పరిస్థితులలో ఆ వివరాలు, అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను అప్లోడ్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,గృహ నిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్, కొండమల్లేపల్లి ఎంపీడీవో బాలరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వికలాంగులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి



డిసెంబర్ 18 భూపాలపల్లి వుదయం ప్రతినిధి: జిల్లా, మండల వ్యాప్తంగా ఉన్న వికలాంగులు శారీరకంగా మానసికంగా అనేక ఇబ్బందులతో విధిలేని పరిస్థితిలో ప్రయాణం చేస్తున్న అర్హులైన వికలాంగులకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యాంకల్పిస్తూ ఉచిత బస్సు పానులు ఇవ్వాలని వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు పిట్టల సాంబయ్య ప్రభుత్వాన్ని సంబంధించిన అధికారులను కోరారు. బుధవారం రోజున జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో వికలాంగుడైన పుల్ల మల్లయ్య తో కలిసి మండల అధ్యక్షుడు పిట్టల సాంబయ్య మాట్లాడుతూ.. గతంలో వికలాంగులకు 50% శాతం రాయితీ తో బస్సు ప్రయాణ సౌకర్యాం కల్పించిందని ఇప్పుడు పూర్తిగా టిక్కెట్ లేకుండా ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యాం తొలగించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యాం కల్పించిందని, వికలాంగులు శారీరకంగా మానసికంగా అవయవాలు సక్రమంగా లేక నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు. అలాగే వికలాంగులు అన్ని విధాలా ఇబ్బందులు పడుతున్నారని, వారికి సరి అయిన ఇండ్లు, తిండి లేక దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యాం కల్పించిందని, వికలాంగులకు ఉన్న 50% శాతం బస్సు ప్రయాణ సౌకర్యాం తొలగించి పూర్తిగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని అర్హులైన వికలాంగులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని వారు కోరారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన చింతపల్లి ఎంపీడీవో కు సోకాజ్ నోటీసు జారీ చేసిన జిల్లా కలెక్టర్

**–ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పకడబంధిగా చేయాలి**
**–జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం**



నల్గొండ డిసెంబర్ 18(వుదయం ప్రతినిధి): ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించడం, కిందిస్థాయి సిబ్బందికి యాప్ వివరాల నమోదుపై అవగాహన కల్పించనందుకు గాను నల్గొండ జిల్లా, చింతపల్లి ఎంపీడీవో సుజాతకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ చింతపల్లి మండలం, ఘుసిరాం తండా, నసర్లపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ మండలంలోని ఘుసిరాం తండాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారు ఇండ్ల కు వెళ్లి సర్వే బృందం యాప్ లో నమోదు చేసిన వివరాలను సెల్ఫోన్ ద్వారా పరిశీలించారు. రమావత్ శంకర్, కోర్ర సరిత తదితర దరఖాస్తుదారుల ఇళ్లను పరిశీలించి అక్కడ వివరాల నమోదు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ దరఖాసుదారుల ఇంటితో సహా తీసుకున్న ఫోటో, అలాగే ఇంటి ధృవపత్రాల అప్లోడింగ్ వివరాలను అడగగా, ఫోటో అప్లోడ్ చేయకపోవడం, ధ్రువపత్రాలు లేక తాత్కాలిక అప్లోడ్ చేయడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సిబ్బందికి యాప్ పరిశీలనపై ముందే అవగాహన ఎందుకు కల్పించలేదని, సర్వే పై గ్రామంలో ముందే ప్రజలకు చెప్పకపోవడం పై ఎంపిడిఓపై ఆగ్రహం వ్యక్తం చేసి షోకాజ్ నోటీస్ జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనకు సర్వే బృందాలు వచ్చినప్పుడు గ్రామాలలో తప్పనిసరిగా దరఖాస్తు దారు ఇంటి వద్ద ఉండాలని, ఇంటి ముందు నిలబడి ఫోటోతో సహా యాప్ లో అప్లోడ్ చేసేలా ఫోటో దిగాలని, అంతేకాక ఇంటికి సంబంధించిన ధ్రువపత్రాలు, ఆధార్ తదితర దృవపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని పునరుద్ఘాటించారు. సర్వే బృందాలకు ఏ రోజు సర్వే నిర్వహించే ఇండ్ల దరఖాస్తుల వివరాల డాటాను మాత్రమే అప్లోడ్ చేయాల్సిందిగా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ ను ఆదేశించారు. మాస్టర్ డేటాను సర్వే బృందాలకు ఇవ్వడం వల్ల వారు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంటుందని, అందువల్ల సంబంధిత గ్రామానికి సంబంధించి ,ఆ రోజు సర్వే నిర్వహించే ఇళ్లకు సంబంధించిన వివరాలు మాత్రమే ఆరోజు అప్లోడ్ చేయాలన్నారు. గతంలో ఏదైనా కారణం చేత ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు ఇప్పుడు ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన మీ–సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం నసర్లపల్లి గ్రామంలో సైతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ను పరిశీలించారు. దరఖాస్తు దారు లక్ష్మమ్మ ఇంటికి వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లా......? ఆర్ సి సి న లేక పెంకుటిళ్ల అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే బృందం వచ్చినపుడు లక్ష్మమ్మ అందుబాటులో లేకపోవడంతో ఆమెను పిలిపించి ఫోటో దింపాలని సర్వే బృందానికి సూచించారు. ఇందిరమ్మండ్ల దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ ప్రజలకు తెలిపారు.అలాగే అధికారులు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, సిబ్బంది దరఖాస్తుల పరిశీలనకు సంబంధించిన సందేహాలను ఈ నెంబర్ కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, సర్వే బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన సర్వేను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ



నల్గొండ డిసెంబర్ 18(వుదయం ప్రతినిధి): గుర్రంపోడు మండలంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన సర్వేను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జున్నాయి చింత గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న ఇండ్లకు వెళ్లి దరఖాస్తుదారు పేర్లు, ఇప్పటివరకు గ్రామంలో నిర్వహించిన సర్వే వివరాలు, తదితర వివరాలను పంచాయతీ సెక్రటరీ స్వీటీ, ఎంపీడీవో మంజుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కాగా జిన్నాయి చింత గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 177 మంది దరఖాస్తు చేసుకోగా, ఇప్పటివరకు 77 దరఖాస్తుల వివరాలను తనిఖీ చేసి అప్లోడ్ చేయడం జరిగిందని, తక్కినవి అప్లోడ్ చేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు వివరించారు. పూర్తి వివరాలు అప్లోడ్ చేసిన తర్వాతే యాప్ లో సబ్మిట్ చేయాలని, లేనట్లయితే ఇబ్బందులు తలెత్తుతాయని కలెక్టర్ సూచించారు. తప్పనిసరిగా దరఖాస్తుదారుకు సంబంధించిన ఫోటోతో సహా ఇంటి ధ్రువపత్రాలు, ఒక వేళ కొత్తగా ఇల్లు నిర్మించుకునేలా ఉంటే కొత్త ఇంటి స్థలానికి సంబంధించిన వివరాలను అప్లోడ్ చేయాలని చెప్పారు.సర్వే సమయంలో దరఖాస్తుదారులు సర్వే బృందానికి అందుబాటులో ఉండాలని చెప్పారు. ఈ దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,గృహ నిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్, ఎంపీ ఓ పద్మ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఉత్కంఠ భరితంగా క్వార్టర్స్ ఫైనల్ క్రికెట్ పోటీలు

**–ఈ నెల 20న ఫైనల్ పోటీలు**



నల్గొండ డిసెంబర్ 18(వుదయం ప్రతినిధి): ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో నల్గొండ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 క్వార్టర్స్ ఫైనల్ క్రికెట్ పోటీలు ఉత్కంతంగా భరితంగా కొనసాగుతున్నాయి. బుధవారం క్వార్టర్ ఫైనల్స్ పోటీలు జరగగా ఇరుజట్లు పోటా పోటీగా రన్స్ చేశాయి. మొత్తం తొమ్మిది జట్లు క్వార్టర్ ఫైనాన్ లో పాల్గొన్నాయి. బుధవారం జరిగిన పోటీలను నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 18 రోజులుగా జరుగుతున్న ఈ పోటీలకు విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈనెల 19న సెమీఫైనల్, 20 వ తేదీన ఫైనల్ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. అనంతరం బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, ఆర్గనైజర్స్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, భువనగిరి ప్రభాకర్, ముత్తినేని నాగేశ్వరరావు, జూలకంటి శ్రీనివాస్, జేరిపోతుల భాస్కర్ గౌడ్,ఆలకుంట్ల మోహన్ బాబు,కత్తుల కోటి, గాలి నాగరాజు,మామిడి కార్తీక్, పాదం అనిల్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పాలకూరి శ్రీధర్, వెంకట్ రెడ్డి,ఏర్పుల శ్రవణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజు మండల అధ్యక్షులుగా ముద్రబోయిన వెంకటేశ్వర్లు



రాయపర్తి డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి):తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాలతో, వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో రాయపర్తి మండల పరిధిలో గల18, గ్రామాల ముదిరాజుల కుల పెద్దల సమక్షంలో మండల కమిటీ ఏకగ్రీవంగాఎన్నుకోన్నారు. మండల అధ్యక్షులుగాముద్రబోయిన వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శిగాకనుకుంట్ల లక్ష్మీనారాయణ మండల ఉపాధ్యక్షులుషాపురం సాయిలు,కాగిత వెంకన్న,కనుకుంట్ల యాకయ్య,మండల యువత అధ్యక్షులుగానరసింహుల రమేష్,ప్రధాన కార్యదర్శిగాబాద సుధాకర్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు పొన్నంవెంుగిలి ముదిరాజ్ జిల్లా అధ్యక్షులుచొప్పరి సోమయ్య ముదిరాజ్ చీప్ ప్రమోటర్ నినీరటి సదానందం ముదిరాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు అమర్చంద్ ముదిరాజ్,జిల్లా యూత్ అధ్యక్షులు చెవ్వ కాశీనాథ్ ముదిరాజ్,డైరెక్టర్, వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో కుల పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముదిరాజ్ కులాల సమస్యపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారిని ఆర్థికంగా సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తూ నిరుపేదలకు చేయూత కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. నాకు అధ్యక్ష పదవి ఇచ్చిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మాడా కార్యాలయం లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 18(వుదయం ప్రతినిధి): మాడా కార్యాలయం లేక మహాదేవపూర్ కాటారం మహాముత్తారం పలిమేల మల్హర్, మండలాలకు సంబంధించిన ఎస్ టి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహాదేవపూర్ మండల కేంద్రంలో పర్యటించిన కలెక్టర్ రాహుల్ శర్మను దసలిపట్టు రైతులు కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆకస్మితంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సెరికల్చర్ కార్యాలయంలో పట్టుపురుగుల కాయలను పరిశీలించారు వాటికి సంబంధించి వివరాలను సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు అదే క్రమంలో సెరికల్చర్ కార్యాలయానికి సంబంధించి దసలిపట్టు కాయలు నిలువ ఉంచడానికి గోదాం కావాలని అదే కాక కోతులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సోలార్ తో కాంపౌండ్ వాల్ పై విద్యుత్ తీగలు అమర్చే విధముగా నిధులు మంజూరు చేయాలని అధికారులు కలెక్టర్ ని కోరారు మరోవైపు దసలిపట్టుపురుగు రైతులు కలెక్టర్ ను కలిసి ఉమ్మడి రాష్ట్రంలో మాడా కార్యాలయం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉండేదని ఎస్టి ప్రజకు సంబంధించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అధికారులు ప్రజలకు చేరే విధంగా కార్యచరణ చేపట్టేవారని దసలి పట్టు కాయల రైతులకు సంబంధించి ఐటిడిఏ ఆధ్వర్యంలో గతంలో 100% సబ్సిడీ కింద ఒక్కొక్క రైతుకు పదివేల రూపాయల రుణాలు అందించేవారని మాడా కార్యాలయం ఇక్కడి నుండి తరలించారు రైతులకు సంక్షేమ పథకాలు అందడం లేదని అదే కాక దసలిపట్టు రైతులకు సంబంధించి అటవీశాఖ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని రైతులు తమ సమస్యలను కలెక్టర్ కి విన్నవించుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ మహాదేవపూర్ అధ్యక్షుడు కోట రాజబాబు, సంఘం నాయకులు, కాలినేని రాములు, జాడి చంటి, తోపాటు అధికారులు పాల్గొన్నారు,

# కలమడుగు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రతిభ



జన్నారం,డిసెంబర్ 18(వుదయం ప్రతినిధి) జిల్లా స్థాయిలో నిర్వహించిన బయోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్టులో జన్నారం మండలంలోని కలమడుగు జడ్పి పాఠశాల విద్యార్థి మంతెన అంజన్ జిల్లా స్థాయిలో రెండవ స్థానం సాధించారు.ఇటీవల మంచిర్యాల జిల్లా కేంద్రంలో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.బుధవారం మధ్యాహ్నం పాఠశాలలో విద్యార్థి అంజన్ ను,గైడ్ టీచర్ ముల్కాల తిరుపతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

# ప్రాజెక్టులపై అసెంబ్లీలో ప్రసంగించిన ఎమ్మెల్యే జారె

**–తనగెలుపుకోసం సహకరించిన ప్రతి ఒక్కరికి పాదాభివందనంబి**



డిసెంబర్ 18 అశ్వరావుపేట (వుదయం ప్రతినిధి): అసెంబ్లీ సమావేశాల్లో అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా ఎన్నికైన తరువాత మొదటి సారి నియోజకవర్గ అభివృద్ధి కోసం మంగళవారం మాట్లాడే అవకాశం రాగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన అంశాలపై అసెంబ్లీలో చర్చ జరుగుతుండగా తొలిసారి మాట్లాడుతూ ముందుగా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ముఖ్యనాయకులకు, మిత్రపక్షాలకు, తన గెలుపుకోసం సహకరించిన పార్టీ పెద్దలకు, నమ్మకంతో టికెట్ కేటాయించిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్నటువంటి మూడు ప్రధాన ఇరిగేషన్ ప్రాజెక్టులు అశ్వారావుపేట మండలం పెద్దవాగు ప్రాజెక్టు, ములకలపల్లి మండలం మూకమామిడి ప్రాజెక్టు, చంద్రుగొండ మండలం జలగం వెంగళరావు సాగర్ ఈ మూడు ప్రాజెక్టుల అభివృద్ధికోసం అసెంబ్లీలో తనగొంతుని వినిపించి అక్కడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రైతులు పడుతున్న కష్టాలను వారి ఇబ్బందులను ప్రభుత్వానికి వివరించారు. సమస్యలు అధిగమించడానికి నిధులు కేటాయించి మరమ్మత్తులు త్వరగా పూర్తిచేసి పంటకాలువలను అభివృద్ధిచేసి ప్రాజెక్టులను నమ్ముకొని వాటికింద వ్యవసాయం చేస్తున్న రైతు సోదరులు నష్టపోకుండా చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణబి కోరారు..

# 19న చలో అమరావతి...



జన్నారం,డిసెంబర్ 18(వుదయం విలేఖరి) ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే చలో అమరావతికి తరలి వెళ్దామని ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ కోరారు.బుధవారం ఆయన మాట్లాడుతూ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలోని విజయవాడ ధర్నా చౌక్ వద్ద డిసెంబర్ 19న ధర్నా నిర్వహించనున్నామని వెల్లడించారు.దీనికి అందరూ భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శ

**–మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



రాయపర్తి డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి):మండలం ఏకే తండా గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మాలోత్ వసుంధర్ తండ్రి మాలోత్ చంధ్య నాయక్ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం ఏకే తండ, పెర్కవేడు ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురం గ్రామంలో బ్యాంకు ఏర్పాటు కి కృషి చేస్తా

**-ఆర్ బి ఐ ఏ జి ఎం లక్ష్మి శ్రవ్య**



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 18 వుదయం ప్రతినిధి: సోసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మషన్ అనే స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రాజాపేట మండలం రఘునాథపురం గ్రామం లో బుధవారం ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరస్యత పై అవగాహనా కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఆర్ బి ఐ ఏ జి ఎం లక్ష్మి శ్రవ్య,యాదాద్రి భువనగిరి జిల్లా ఎల్ డి ఎం శివ రామకృష్ణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవెం మాట్లాడుతూ...ప్రజల కోరిక మేరకు గ్రామం లో బ్యాంకు ఏర్పాటు చేయటానికి కృషి చేస్తానని,ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలంటే ముందుగ వస్తున్న ఆదాయం నుండి పొదుపు చేసుకోవటం అలవాటు చేసుకోవన్నారు. పొదుపు ఆర్ బి ఐ గుర్తింపు పొందిన సంస్థ లలో మాత్రమే చేసుకోవాలని, ప్రవేట్ వ్యక్తులను గాని సంస్థలను గాని నమ్మి మోసపోవద్దని అన్నారు. వృధా ఖర్చులు చేయకుండా తమ కుటుంబ అవసరాల కోసం మాత్రమే డబ్బులు ఖర్చులు పెట్టుకుని మిగతా డబ్బులు పొదుపు చేసుకోవాలన్నారు. ముఖ్యంగ మహిళలు స్వయం సహాయక సంఘాల నుండి తీసుకునే రుణాలు,ఆదాయ వనరులు పెంచుకునే విధంగా ఉండలన్నారు. అనంతరం శివరామకృష్ణ మాట్లాడుతూ బ్యాంకు ఖాతా లేకుంటే జరిగే నష్టాలను గురించి వివరిస్తూ, బ్యాంకు లో ఖాతా తెరవటం తో కలిగే ప్రయోజనాలు, రుణాలు,సాధారణ భద్రత పథకాలు ఖాతా దారునికి లభిస్తాయని,18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరూ భద్రత పథకాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తాజా మాజి సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, తాజా మాజి ఎంపీటీసీ బుడిగ రేణుక పెంటయ్య గౌడ్, యాదగిరిగుట్ట కెనరా బ్యాంకు మేనేజర్, తుర్కపల్లి ఆర్థిక అక్షరస్యత కేంద్రం నోడల్ ఆఫీసర్ సతీష్,సెంట్రల్ బ్యాంకు మేనేజర్...... ,సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్,కౌన్సిలర్స్ నాగరాజు,నవీన్, సాయి కుమార్, బ్యాంకు మిత్ర తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సురభి నవీన్



కోరుట్ల డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన చింతకింది హరిప్రసాద్ రజని దంపతుల (ఆనంద్ షాపింగ్ మాల్) కుమారుడు చింతకింది ఋషికేష్ వివాహం ఆర్మూరు మండలం పెర్కిట్ గ్రామంలోని శ్రావణ్ గార్డెన్లో జరగగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణం

**-ఎమ్మెల్యే చే శంకుస్థాపన**



శంకరపట్నం, డిసెంబర్ 18,వుదయం ప్రతినిధి: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాల స్వామి బుధవారం నాడు పునర్నిర్మాణం మానకొండూరు శాసనసభ్యుడు డా,కవ్వంపల్లి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయతో గొడవ... మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,మరి కొంతమందికి చిలికి చిలికి గాలి వానలాగా గొడవ జరిగింది. కార్యకర్తలు కొబ్బరికాయను ఎందుకు ముందుగా కొట్టారని మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ను మీరే తీసుకువచ్చి గొడవకు కారణమని కొందరు కార్యకర్తలు వాపోయారు. అంతకుముందు కొందరు కార్యకర్తలు కొబ్బరికాయ కొట్టారు. ఇది ఎంతవరకు సమంజసమని శ్రీనివాస్ గౌడ్ వారిని ప్రశ్నించారు. చిట్ట చివరికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దేవాలయానికి శిలాఫలక శంకుస్థాపన చేయడంతో గొడవ కాస్త సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షుడు గొప గోని బసవయ్య గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ ఏనుగుల అనిల్, గుర్రం బిక్షపతి, గొడిశాల తిరుపతి, గుడిశాల రాములు, పంజాల సంపత్, భూమా ప్రవీణ్, కారుకూరి ప్రభాకర్, మొలుగూరి కనకయ్య గౌడ్, తదితరులు ఉన్నారు.

# బొందుగులలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే



యాదాద్రి భువనగిరి/రాజాపేట డిసెంబర్ 18 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ఇంటింటి సర్వేలో బుధవారం ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాలలు చేసే ఉద్యమమే కాదు

**-ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి**



శంకరపట్నం, డిసెంబర్ 18, వుదయం ప్రతినిధి: కొంతమంది మాలలు చేసే ఉద్యమం ఉద్యమమే కాదని ఎస్సీ వర్గీకరణ చేపట్టడమే ఏకైక మార్గమని ఏక సభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీన్ అక్తర్ సమర్పించిన ఎమ్మార్పీఎస్ బుధవారం నాడు శంకరపట్నం మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కోడూరి మహేష్, మానకొండూరు మండల ఇంచార్జ్ తుంగ ఆంజనేయులు, మండల నాయకులు చల్లూరి రాజేందర్ లు, మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాష్ట్రవ్యాప్తంగా అతి త్వరగా అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో 59 షెడ్యూల్ కులాలు ఉండగా జనాభా ప్రతిపాదక ప్రకారం రిజర్వేషన్ ఎవరి వాటా వారికే చెందే విధంగా తాము పోరాడుతున్నామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కలకోట సమ్మయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ మహాసభలను విజయవంతం చేయాలి



గంగారం, డిసెంబర్ 18(వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ హాజరై తుడుం దెబ్బ రాష్ట్ర 9వ మహాసభలు డిసెంబర్ 22, 23, తారీకున ఏటూరు నగరంలో జరుగు మహాసభల పత్రికా ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశంలో తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు,సువర్ణపాక, వెంకటరత్నం, కోత్తగూడెం, గంగారం తుడుందెబ్బ మండల అధ్యక్షులు పూనెం సందీప్, వెనక వెంకన్న, గంగారం మండల తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శి కల్తీ రమేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయంకృషితో ఎదగాలి

**-కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.**



డిసెంబర్ 18 భూపాలపల్లి వుదయం ప్రతినిధి: యువత వివిధ రంగాల్లో రాణిస్తూ స్వయంకృషితో ఎదగాలని కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం అంకుశాపూర్ గ్రామానికి నూనేటి కుమార్ కరీంనగర్ జిల్లా, మానకొండూర్ మండల కేంద్రంలో (హిమాద్రి ఫాస్ట్ ఫుడ్, బిర్యాని పెయింట్) హోటల్ నీ సతీష్ గౌడ్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత సొంత వ్యాపారాలు పెట్టుకొని స్వయంకృషితో ఎదగాలని, ప్రస్తుతం ఉద్యోగస్తుల కంటే వ్యాపారస్తులు అత్యున్నత స్థాయిలో ఎదుగుతున్నారన్నారు. ఒకరి కింద ఉద్యోగం చేసి ఇబ్బందులు పడే కన్నా సొంత వ్యాపారాలతో యువత ఆర్థికంగా బలపడాలని ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, షాపు నిర్వాహకుని సోదరుడు యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు నూనేటి రమేష్, అంకుశాపూరు గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం ఓదెలు, నానవేణి రాజు,పండుగ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# కోతుల నడుములో ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే..



ఎల్కతుర్తి డిసెంబర్ 18(వుదయం ప్రతి నిధి): డిసెంబర్ 18 ఎల్కతుర్తి మండలం కోతుల నడుమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా గ్రామ కార్యదర్శి లావణ్య కారోబార్ సునీల్ ఇందిరమ్మ ఇండ్ల సర్వే కమిటీ సభ్యులు ఎర్రోళ్ల చైతన్య పల్లె రాకేష్ గౌడ్ సరిత హైమావతి పాల్గొన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చైతన్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామంలో ప్రజా పాలన భాగంగా గత కొన్ని రోజుల క్రితం ఇందిరమ్మ ఇండ్ల కోసం అప్లికేషన్ చేసుకున్నారు. సర్వేలో భాగంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుంది

# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**-తపస్**



యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 18 వుదయం ప్రతినిధి: సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ఉపాధ్యాయుల పెండింగ్ డిఎల్ లను వెంటనే విడుదల చేయాలని, పి. ఆర్. సి ని ప్రకటించాలని తపస్ జిల్లా ఉపాధ్యక్షులు తమ్మలి శ్రీహరి, పలుగుల రాజులు తెలిపారు. బుధవారం రాజాపేట లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అంతకుముందు రాజపేట మండల (తపస్) తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు గా నమిల భరత్ కుమార్( నమిల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు), అధ్యక్షులు దుడుకు జానయ్య( రాజపేట ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్), ఉపాధ్యక్షులు గా మాలోతు నారాయణ( పాముకుంట ఉన్నత పాఠశాల సోషల్ స్కూల్ అసిస్టెంట్), ప్రధాన కార్యదర్శి గా వున్న సత్యానంధ్ ( పాముకుంట ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ), కోశాధికారిగా బండకింది బాలరాజు (పాముకుంట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు), కార్యదర్శిగా భూక్య ప్రకాష్ (బొందుగుల ఉన్నత పాఠశాల సోషల్ స్కూల్ అసిస్టెంట్), మహిళా కార్యదర్శిగా డి. స్వరూప రాణి( సోమవారం ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్), కార్యవర్గ సభ్యులుగా కొండపల్లి రణధీర్ (జాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు), మల్లె బోయిన శ్రావణి (పారుపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు), వనమాల రామలింగా చారి (రాజాపేట హరిజనవాడ పాఠశాల ఉపాధ్యాయులు) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని పలువురు ప్రత్యేకంగా అభినందించారు. రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ రాజపేట మండల నూతన టిపియూఎస్ కమిటీకి అభినందనలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేత

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల డిసెంబర్ వుదయం 18 : జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితుల కోల్పోయిన వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధరణి పోర్టల్ లో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాజస్వ మండల అధికారి పరిధిలోని దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

**-కలెక్టర్**



మెదక్, (2024 డిసెంబర్ 18 వుదయం ప్రతినిధి : బుధవారం మెదక్ పట్టణంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జూనియర్ కాలేజ్( బాలికలు), తెలంగాణ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలలను మెదక్ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో అందిస్తున్న వసతులు, విద్యార్థుల ఆహార మెనూ, వంట గది, స్టోర్ రూం, డైనింగ్ హాల్ లను, విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనం ను పరిశీలించి, కామన్ డైట్ మెనూని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి భోజన నాణ్యతపై ఫీడ్బ్యాక్ తీసుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇటీవల ప్రభుత్వం డైట్ చార్జీ లు పెంచిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకటే కామన్ డైట్ అమలు చేస్తున్నదని రోజు వారి అందించే డైట్ వివరాలు ఫ్లెక్సీ ని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని తెలిపారు. పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఏదేని లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం సంబంధిత ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శ, 5000 ఆర్థిక సాయం

**-కాంగ్రెస్ నాయకులు మ ట్ట వెంకటయ్య గౌడ్**



కల్వకుర్తి డిసెంబర్ 18 (వుద యం ప్రతినిధి) మండల కేంద్రంలో బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన ఉడుత పార్వతమ్మ అంత్యక్రియల లో కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ పాల్గొని నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి భరోసా కల్పించారు కాంగ్రెస్ నాయకులు పుల్లయ్య, కి ష్టాలు,, పరమేష్, శ్రీను, భరత్ గౌడ్ తదితరులు ఉన్నారు

# జువ్వాడి కృష్ణారావుని మర్యాదపూర్వకంగా కలిసిన తిరుపతి



కోరుట్ల డిసెంబర్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన చేలుకల తిరుపతి జువ్వాడి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలవగా చేలుకల తిరుపతిని శాలువాతో సన్మానించిన జువ్వాడి కృష్ణారావు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు వాసిద్ అయ్యూబ్ నాయకులు మజ్జు నజ్జు ఎర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

